శ్రీరస్తు

పాండవ వనవాసము

[నాటకశ్రజన]

ఇది

కొంకుదురుగ్రామవాస్తవ్యులగు

నల్లమిల్లి రామిరెడ్డికవిగారిచే

రచియింపఁబడినది.

మొదటికూర్పు 1000 ప్రతులు

రాయవరమున

శ్రీ మేరీముద్రాక్షరశాలయందు మల్లిడి సత్తిరెడ్డిగారిచే

ముద్రింపఁబడి

గ్రంథకర్తగారిచే ప్రకటింపఁబడినది.

1929

 [వెల రు 0—12—0]

పీఠిక



భక్తాగ్రేసరులారా!

మానవజన్మ మెత్తినందులకు ప్రతిమనుజుడును భగవద్భక్తి కలిగి యుండవలయును. అందులకై మన పూర్వులు భజనలనేర్పాటుచేసిరి. ఈకాలమున పలువురు పలుగ్రంథములను భజనకీర్తనలుగా వ్రాసిరి. నేనును నొక గ్రంథమును భజనకీర్తనలుగా వ్రాయవలయునని యుద్దేశించి "పాండవవనవాస" మను నీ చిన్నిపొత్తమును రచించితిని. ఇందు నా మదికిదోచిన కొన్నివిషయములను రక్తికోసమై కల్పించితిని. కాన పండితోత్తములు నా సాహసమును మన్నింతురుగాక.

7—7—29
కొండమూరు

ఇట్లు
నల్లమిల్లి రామిరెడ్డి



ఇందు వచ్చు పాత్రలు



పురుషులు

1. ధర్మరాజు
2. భీముడు
3. అర్జునుడు
4. నకులుడు
5. సహదేవుడు
6. దుర్యోధనుడు
7. దుశ్శాసనుడు
8. కర్ణుడు
9. వృషసేనుడు
10. అభిమన్యుడు
11. భీష్ముడు
12. ద్రోణుడు
13. అశ్వత్థామ
14. చిత్రరథుడు
15. యముడు
16. ఉత్తరుడు
17. విరటుడు
18. సింహబలుడు
19. దూర్వాసుడు
20. సైంధవుడు
21. శ్రీకృష్ణుడు

స్త్రీలు

1. కుంతి
2. ద్రౌపది
3. సుధేష్ణ

(ఇంకను బ్రాహ్మణులు, గొల్లలు మొదలగువారు వచ్చెదరు)

ఈ గ్రంథమునందలి తోహరాలను వెనుకబాడువారు

"కృష్ణుని ధ్యానించండి శ్రీకృష్ణుడే విష్ణువుసుండి" అని పాడుకొనవలెను.



శ్రీరస్తు

పాండవ వనవాసము



ద్రౌపదీవస్త్రాపహరణము

[ప్రవేశము:—దుర్యోధనుడు, దుశ్శాసనుడు, కర్ణుడు, వృషసేనుడు, భీష్ముడు, ద్రోణుడు, అశ్వత్థామ]

దుర్యో:—(లేచి నిలువబడి) భీష్మ, ద్రోణ, అశ్వత్థామాది మహాశయులారా! ఆసేతు హిమాచలపర్యంతమగు యీ ఆర్యావర్తమున జనించిన మహారాజులలో ఘనుడనై, నవఖండమండలాధీశ్వరుడనైయున్న నేను నా మేనమామయగు శకునియొక్క యపారకృపాకటాక్షమువలన పాండవులను వారి సంపదను గెల్చితిని.

చ॥ గెలిచితి నింద్రప్రస్థమును గెల్చితి వైరుల యర్థరాజ్యమున్
గెలిచితి నెల్లదేశముల గెల్చితి ద్యూతమునందు ద్రౌపదిన్
కలకలలాడు హస్తిపురి కాంతలపాదము లొత్తుచుంటకున్
తలలను దువ్వుచుండుటకు ద్రౌపదికూడ లభించె కావునన్॥

ద్రౌపది నీ సభకు రప్పించి కాంతాజనంబులకడ కనిపెద. (దుశ్శాసనునితో) సోదరా! దుశ్శాసనా! నీవు పోయి ద్రౌపదిని దోడ్కొనిరమ్ము.

గీ॥ మంచిమాటలచేత నా మగువరాక
యున్న భయపెట్టు మప్పుడా యువిద బెదర
కున్న పైజారుచే దన్ని కొప్పుబట్టి
యీడ్చుకొనిరమ్ము వేగమే యిప్పుడే॥

(అని కూర్చుండును)

దుశ్శా:—చిత్తము. పాండవుల నవమానించుటయే మనకు ప్రస్తుతకర్తవ్యము. కావున నిముసములో దీసికొనివచ్చెద. సెలవిండు.

దుర్యో:—మంచిది పోయిరమ్ము.

(దుశ్శాసనుడు నిష్క్రమించును)

దుర్యో:—అంగరాజా! నా మేనమామ పాండవుల నడవుల కనుపునటుల జేసినాడు. పాండవమధ్యముండగు పార్థుని ప్రాణములు దీయుట నీపని.

కర్ణు:—మహారాజా! కదనమనిన నాకు కడు సంతోషము.

చ॥ ఇరువదియొక్కసారులు మహీతలమందలి రాచవారలన్
దురమున ద్రుంచినట్టి యల దోర్బలుడైన గురుండు నాకు మున్
గరపిన యస్త్రవిద్యలను గవ్వడిపై గనపర్చి కూల్చెదన్
కరువలిసూను నా పిదప కాలునిమ్రోలకు బంపివైచెదన్॥

[ద్రౌపదినీడ్చుచు దుశ్శాసనుడు ప్రవేశించుచున్నాడు]

ద్రౌప:—ద్వారకావాసా! దీనరక్షకా! యీ దుర్మార్గుడు నన్ను సభాస్థానమునకీడ్చుకొనిపోవుచున్నాడు. రక్షింపుము రక్షింపుము.

నాదనామక్రియ—ఏకతాళము

గోవిందనన్నేలుమయ్యా-నీవింక రావయ్యా నినునమ్మితయ్యా॥ గోవిం॥
దేవదేవనాకుదిక్కు-నీవె నీకు-సేవజేసెదనన్ను చేబట్టిరక్షించు॥ గో॥
పాడుద్యూతమునందు-ప్రాణనాథుడుముందు
ఓడిపోయెను యెల్లసిరుల-నన్ను
గూడ నోడెనురా కౌరవుల-కిపుడు
తోడితెచ్చిరి సభకు చెవుల-విన
కూడనికూతలు-కూయుచునున్నారు
చేసెద నే నేమి-చేయజాలను తండ్రి॥ గోవిం॥

పండితోత్తములైన-బాపలు ద్రోణాదు
లుండిరే మనకుండు తండ్రి-యయ్యా
మొండివారల సభనుండ-నాకు
గుండె వ్రీలుచునుండెనండి-నీవు
దండకాటవిలోన-మొండిరాక్షసులను
చెండాడినట్టి యో-కోదండరామయ్యా॥ గోవిం॥
రామా దిక్కని నేనె-స్వామీ మీ నామమైతె
వేమారు స్మరియింతునయ్యా-నన్ను
ప్రేమతో కాపాడుమయ్యా-నాథ
లేమియు ననకుండిరయ్యా-రామ
రామా యని నీపాద-రజము చేసెను రాళ్ళ
భూమిలో దశరథ-రాజసుతుడైనవు ఖ॥ గోవిం॥

దుశ్శా:—ఓసీ! వెర్రిదానా! గొల్లవాని పేరుగొనియాడెదవు? ప్రభుపాదములపైబడి ప్రతిమాలుకొనిన ప్రయోజనముండును. అంతియెగాని గొర్రెలను గొడ్లను గాయు గొల్లనివలన నేమికాగలదు? నోరుమూసికొనిరమ్ము. (దుర్యోధనుని దరికీడ్చుకొనిచని) అన్నా! ఇదిగో ద్రౌపది. కృష్ణా కృష్ణా యని విరామములేకుండ వాగుచున్నది. ఆ కృష్ణుడను నాపద్బాంధవుడట. ఈమెకు తగిన ప్రాయశ్చిత్తమొనరించితిమని గొల్లకృష్ణుని బండారము తెల్లమగును.

దుర్యో:—ఔను. నీ మాట వాస్తవము! (కర్ణునితో) కర్ణా! ఈమె వస్త్రములను విప్పవలయునని నేనుద్దేశించుచున్నాను. నీ యభిప్రాయమేమి?

కర్ణ:—మీ యభిప్రాయమే నా యభిప్రాయము.

దుర్యో:—దుశ్శాసనా! జాగేల? చీరెలను విప్పుము.

దుశ్శా:—చిత్తము. నిముసములో విప్పెదను.

(అని విప్పనారంభించును)

ద్రౌప:—హా! సర్వేశ్వరా! ఆపద్బాంధవా! అనాధనాథ! ఆది మధ్యాంతరహితా! అహల్యాశాపవిమోచనా! దశావతారస్వరూపా! పాపవినాశా! భక్తజనపోష! గోపాలకృష్ణా! భక్తురాలిని కాపాడు భారము నీయదియె.

ముఖారి—ఏకతాళము

నందకుమారా నాయన్న-నా-యందు దయజూపుమన్న
తొందరగా కొప్పుబట్టి-దుశ్శాసను డీడ్చినాడు॥ నంద॥
పందలు కౌరవులు నన్ను-బాధపెట్టుచుండిరి గో
విందయిందువచ్చి బ్రోవుమయ్యా-పాండు
నందనులిపు డూరకుండిరయ్యా
తొందరగా నీవునాకు-వస్త్రములవలనిమ్మా-నా
యందుగటాక్షమ్ము-నా-యన్నయుంచిరమ్ము॥ నంద॥
పాడుద్యూతమాడి నాదు-ప్రాణనాథు మోసపుచ్చి
నాడు యీసుయోధనుండు నేడు-నన్ను
యీడిపించినాడు దురాత్ముండు-మిగుల
నేడిపించుచుండెను నిది-కూడదనెడివాడు-యీ
రేదులలో లేడు-మా-టాడడు యెవ్వాడు॥ నంద॥
తల్లివీవె తండ్రివీవె-ధాతవీవె భ్రాతవీవె
యుల్లమునన్ నిన్నుదలచుచుంటి-నన్ను
చల్లగనేలుము తమ్మికంటి
నల్లమిల్లి రామిరెడ్డి నాదరించునట్టి-శ్రీ
వల్లభా యీపట్టి-నీ-చెల్లెలగును కాబట్టి॥ నంద॥

దుశ్శా:—రాజేంద్రా! ఎన్నిచీరెలు విప్పినను తరుగుటలేదు.

హిందూస్తాని కాఫి—త్రిశజాతి

విప్పజాలనన్న-యిది-గొప్ప గారడివలెదోచె॥ విప్ప॥
కుప్పలు పడియుండె వలువ-లెప్పుడు కట్టినదో-యీామె॥ విప్ప॥
కృష్ణ! కృష్ణ! కృష్ణ! యంచు-కృష్ణుని దలచును సతతము
జిష్ణువు యలుగుల నెరుగును-చిన్నది గారడి నెరుగును॥ విప్ప॥
గారడివిద్యలనేర్చిన-కొంతల నెచ్చటగానము
నేరిచె గొల్లసికడ కడు-నేర్పుతో నీతొయ్యలి॥ విప్ప॥

దుర్యో:—రాధేయా! ఇది మిగుల చిత్రముగానున్నది. మన దుశ్శాసనుడనినట్లు యిది గారడివిద్యయే యైయుండును.

కర్ణు:—సందేహమేమి? ముమ్మాటికి గారడియే.

ద్రౌప:—ఓ కౌరవనాథములారా! భక్తవత్సలుడగు దేవకీనందనునికి నాయందు దయయున్న మీారు నన్నేమియు చేయజాలరు. భీష్మ ద్రోణులారా!

ఆ॥ ధర్మరాజు యోడి తరువాత నన్నోడి
నాడ మొదట నన్ను నోడినాడ
అక్రమంబుకాదె యతివ నీవిధముగా
గష్టపెట్టుచుంట కౌరవులకు॥

(ఎవరును పలుకకుందురు)

సభ్యులారా! పెద్దలారా! ఒక్కరును మాటాడరేమి?

కమాచి—అటతాళము

పలుకకుండుట న్యాయమా-పండితులారా॥ పలు॥
పలుకకుండుటమీాకు భావ్యంబుకాదయ్యా-అయ్యా-అయ్యా
అయ్యా-యో గాంగేయ॥ పలు॥

అతివలసభలో-హాస్యంబులాడుట-ఆర్యులకాచారమా
ఆర్యా-ఆర్యా-ఆర్యా ద్రోణాచార్యా॥ పలు॥
పెద్దలందరుగూడి-బుద్ధినాలించ పనులు
వద్దనినుడువగలరే-మేలా-మేలా-మేలా-తప్పగురు చాల॥ పలు॥
భూమిలో నలుపల్లి-రామిరెడ్డిని సెలె-స్వామినాత్మగి చెప్పెదను
నేడు-నేడు-నేడు-పెద్దసుగుణవాడు॥ పలు॥

వృష:—(లివలో) రామరామా! సర్వేశ్వరుడు మీ భీష్మద్రోణుల హృదయము లుక్కుముక్కలలో జేసియుండునుకాబోలు. లేకున్న చెల్లుబడి కలిగియుండియు "రారాజు చేయునది తప్పు" ని చెప్పక యూరక యుందురా! నృపునకు భీష్మునికిని గురువగు ద్రోణునికిని ధర్మాధర్మములు తెలియకుండునా? నీకలువారకుండుటకు గితం బేమియో ఖండితముగా నడిగిచూచెద. (బైక) మహాత్ములారా! ఇంతమంది పెద్దలుండి యీ ప్రశ్నకు త్తరు వేయరేల?

బేహాగ—ఏకతాళము

నోరు తెరువరేల మీరలు-యీ సభలోన॥ నోరు॥
కానిమాట లన్యాయ మాడి-దాంతిను నిందించె నేడు
నాటయుడుగు ప్రశ్నకు మీ-గేరును మానరాదె నెలి॥ నోరు॥
ఇంతిని దుఃఖింప జేయు-ఎంతాయుపాపమ్మె మిమ్ము
అంతకుంపుత్రోయు నరక-మందు నిశ్చయముగ నింక॥ నోరు॥
నరకమందు నుండుట కా-నలునప్రవాసె మీమొగముల
దారకదింక నరజన్మము-పిరికిరాజులార మీకు॥ నోరు॥
భామవలువలనువలువగ-ప్రభువితరము కాగనుండి
రామిరెడ్డివరదుడు యీ-రామను రక్షించునండి॥ నోరు॥

కర్ణు:—కుమారా! నీవు పసివాడవు. ధర్మాధర్మములు నీకు బాగుగా దెలియవు. వీరందరివలె నీవును మాటలాడక కూర్చుండుమా.

దుర్యో:—ద్రౌపదీ! నీవీ సభవిడచి పొమ్ము.

ద్రౌప:—గీ॥ పతులె దైవములని యెంచు పడతినేని
వాసుదేవుని స్మరియించు వనితనేని
వసుధలో ధర్మజుఁడు సత్యవంతుఁడేని
నాశమగుగాక కౌరవనాథుబలము॥

(అని నిష్క్రమించును)

వృష:—పతివ్రతాశాపముపట్టెనుకుపకపోము.పోవుదము లెండు.

(అందరు నిష్క్రమింతురు)

[ప్రవేశము పంచపాండవులు]

నాదనామక్రియ—ఏకతాళము

మధుసూదనునిమహి-మను నెన్నఁగావశమె॥ మధు॥
సాధులకైన ప్ర-హ్లాదుని కయినన్
శ్రీధరుమహిమా- చెప్ప శక్యంబుకాదుర॥ మధు॥

1 కడలిలోపలజొచ్చి-నుడుకుసోమకుద్రుంచి॥ కడ॥
జమువకుడనిశ్రుతులిచ్చెనలనలువకు-పుడమినతనిసరిబోలఁడెవండును॥మ॥

2 అల దేవతలుకోర-ములక్రింద కూర్మమై॥ అల॥
నిలచేనపుడె సుధ-యలవడె సురలకు
కలువలరాయఁడు కలిగెనుఘనుడగు॥ మధు॥

3 చదిపెన్ హిరణ్యాక్షు-జగతి వరాహమై॥ చది॥
తదుపరిప్రహ్లాదాములబ్రోచెను-కదనంబునభూకాంతులగూల్చెను॥మ॥

4 భామిని దశరథ-రాముండౌ హెను॥ భామి॥
ప్రేమతోరాతిని భామగ జేసెను-భూమీసురులకు క్షేమములొసగెను॥మ॥

5 భువిలోన కొంకుదురు-పురమున నుదయించె॥ భువి॥
కవులకుశుభములుకలుగంజేయుఁ-దివిజులకొర్కెలదీర్చెదలంచును॥మ॥

భీమన్నా! పాంచాలికి యక్షయవలువలొసగి రక్షించిన పక్షివాహనుని మన మెల్లప్పుడును మఱువరాదు. అజ్ఞానాంధకారమున మునిగియుండు మూఢులు మోక్షమును పొందజాలరు.

భీమ:—అన్నా! ధర్మన్నా! నిత్యమును భగవన్నామ సుఖపరుడవైయుండు నీవే హస్తినాపురరాజ్యము నేలుట కిష్టపడవు గనుక దుర్మార్గుడగు దుర్యోధనుని దునుముటకు మాకు సెలవొసంగుము.

అర్జు:—అన్నా! చిన్నన్న యభిప్రాయము కరుణగను తెన్న యని తోచుచున్నది.

చ॥ నిముసములో వధించెదను నీచసుయోధను నాగరాజునిన్
క్రమముగ నెల్లవీరులను కాలునిపజ్జకు బంపివైచెదన్
శ్రమపడనేల కానలను శత్రులద్రుంచు కిరీటియుండగా
సమయముబట్టె మహాత్మ యిక జాలమొనర్పక యుద్ధకేళికిన్॥

అగ్రజా! ఆత్మస్తుతి యనర్హమైనను జెప్పెద నాలకింపుము.

ఆనందభైరవి—ఆదితాళము

భయమేలా ధర్మజా-పగవారి గెల్చు బలశాలురుండ॥ భయ॥
1 కయ్యానికి కాలుండవ్వచుంటిమెయ్యా భయంబులేక-అ-న్నయ్యా
మాకు శ్రమకాదు-మరి-నయ్యా వేటనేబోదు-నే-చయ్యన బాణము
వేసిన జచ్చును సైన్యమంత సత్యమ్మునమ్ము॥ భయ॥
2 కౌరవాధముల నెల్లరకు యమపురి జేరజేసెదను చూడు-నా-వారికి
నిల్పెడివాడు-యా-క్రూరులలో పలలేడు-సం-సార సాగరంబున తన
కన్నులు కానకుండె దుర్యోధనుండు॥ భయ॥
3 సందియమొందకు యాజ్ఞసేని బాధపెట్టు సోదరకుంగ దీవించి-యా-పం
దల సనిలో ద్రుంచి-గో-విందునిలో నేతెంచి-నీ-ముందునిల్చి సంత
సంబు మెండుగ బుట్ట-తునన్న యవనిలో॥ భయ॥

4 రామిరెడ్డికి వినవలెడికృష్ణుని ప్రేమ మెండుగానుండె-మన-కేమిభయము
లేదాడి-గెలు-రాముడే కృష్ణుడైయుండి-యీ-భూమిలోన నెవ్వడైన
యూతని-గెలువ లేరటంచనన్ బ్రోచు॥ భయ॥

ధర్మ:—అనుజా! శాంతము భూషణమువంటిది. కోపమే నరకకూపము. శాంతముచే చెడినవారును కోపముచే బాగుపడినవారును లేరు. శ్రీకృష్ణభగవానునికి చెలికాడవై యుండియు నింత తొందరపడెద వేల?

భీమ:—అగ్రజా! మనము శాంతించినకొలంది కౌరవులు విజృంభించుచున్నారు. మన బాహుబలంబుల నొకసారి చూపించినచో నాదుర్మార్గుల కింత యిడుములుండదు.

ధర్మ:—తమ్ముడా! అజ్ఞాతవాసానంతరమున మనకర్ధరాజ్యము నీయకున్న నప్పుడు మనము యుద్ధమొనర్చుట న్యాయము. కాని నేడు తొందర నొందుట ధర్మముకాదు.

భీమ:—అన్నగారూ! శకునిమాయచే మనము దుర్యోధనునికి సర్వమును నోడిపోతిమి. న్యాయముగా ద్యూతమాడిన మనమే గెలిచి యుందుము. కనుక మన మడవులకేగ నవసరము లేదు.

బేహాగ్—త్రిశ్రజాతి

కానకేగ వలదు ధర్మజా!-నీ-యూనమైన దుర్యోధను యమపురి
కనిపెద నిపుడే॥ కాన॥
హీనుడగు సుయోధనుడీ-యువతిని నిందించెను-చానమేని వస్త్రము
లను చాలవిప్ప నెంచెను-నిన్-కానిమాట లాడెను-వా-డూనిన-
యత్నంబును-నే-నైన కానన్నైతినిరా॥ కాన॥
మాయద్యూత మాడి రాజ్యమంత లాగినాడు అల-శకునికి చెడు
బుద్ధి వొడమెను-పకపక నగి ద్రౌపదినిం బరిహాసించెను-అడవికి

పోవద్దు-నేవేసెడి నొకగుద్దు-ఆ కౌరవనాథుండు యప్పుడు కాలుని దరి కేగగలడు॥ కాన॥

చెప్ప లేదు పెద్దలెవరు-తప్పుని దుశ్శాసనునికి-గొప్పవిదలచెను సుయోధనుండు సెలవునిండు-ఒక రెప్పపాటు నిండు-కదు-తిప్పలుబడి జరాసంధు తీటడంచి కౌరవులకు-కప్పము గొని తెచ్చితినని కన్నుడు గర్వించె-సతినిప్పుడునిందించె-చప్పరించిపై చెద నొక క్షణములోన కౌరవులను నిప్పు చెదను గాల్చి వేయుభంగ-ముందెప్పుడో దురము నొనర్ప నెంచితి వేమయ్యా నీవు-యిప్పుడు సెలవీయకున్న నేగెద సంగ్రామమునకు॥ కాన॥

ధర్మ:—వృకోదరా! కామ క్రోధ లోభ మోహ మద మాత్సర్యము లనెడి దొంగ లాగ్గురు శరీర మను నింటియందు జ్ఞాన మనెడి రత్నము నపహరించుటకై కాచియుందురు. నీవు క్రోధమనెడి దొంగకు నీజ్ఞానరత్నము నర్పించుచున్నావు. అందుచేత నాయభిప్రాయము నెరుంగజాలకున్నావు. కనుక జెప్పెద నాలకింపుము.

ఉ॥ భూమివడంకు మండినను భూపతులెల్లరు నెత్తివచ్చినన్
సోముడు దారిదప్పినను సూర్యుడు సాగరమందు డాగినన్
యీమహినన్నివంగడము లేకముగా నొకటైన నెన్నడున్
నీమముదప్పజాలనని నీవుతలంపుము ముద్దుతమ్ముడా॥

షైలాగు, నాదనామక్రియ—తిశ్రజాతి

ధర్మ:—ఆగ్రహింప బోడియా యనుజా భీమన్నా-నీ॥ వాగ్ర॥
శీఘ్రమె వని కేగవలయు-జెప్పకు నామాట కెదురు॥ ఆగ్ర॥
ఆడితప్పరాదు-నీ-వన్నదిసరి కాదు-యీ
పాడుసుఖములకొఱకు నేను-మాటదప్పబోను-నీ॥ వాగ్ర॥

భీమ:—అనఘా ధర్మన్న-నీ-యానదాటజాలుదునా॥ అన॥
వనభూమికిబోవచ్చును-వలదని నేవచియింపను॥ అన॥

అన్నగారిమాట-కెను-రాదువాదు జూట
కన్నతండ్రి వనుకొంటిని-అన్న నిన్ను నామనమున॥ అన॥
ధర్మ:—తమ్ముడా సర్వమును-మన-దాయులకోడితిని
యిమ్మహియందా విధాత-మొదుకు నను జేసినాడో॥ అన॥
భీమ:—వినుము దుర్యోధనుని-యా-చెనటిమశ్శాసనుని
దునిమెద సెలవొసగిన భయమును జెందకుమనాయన్నా॥ అన॥
అర్జు:—ముదమొందెదయుద్ధమన్న-ముందుజూతువన్న
అదయుండగు కౌరవేంద్రు-నడలించెద పెద్దన్న॥ అన॥
నకు:—తొందరపడనేల-గో-విందుడు మన్నమూల-వ
సుందుగా వసించునతడె-సౌఖ్యమిచ్చు నిరతమును॥ అన॥
సహ:—ఎల్లెడనువసించు-శ్రీ-వల్లభునిభజించు
నల్లమిల్లి రామిరెడ్డి-నాదరించు నాతడెగద॥ అన॥

ధర్మ:—సోదరులారా! మన మందరమును దామోదరునిగూర్చి తప మొనరింతము. అతడు ప్రత్యక్షమైనపిమ్మట నడవుల కేగవచ్చును.

(అట్లు చేయుచున్నారు)

కృష్ణు:—(ప్రవేశించి) నాచే సృజింపబడిన సకలజీవులలోను మానవులు మిగుల విపరీతముగా సంచరించుచున్నారు. జంతువులును పక్షులును తమ యాహారమునిమిత్తమే పాటుపడుచున్నవి. మానవులు జ్ఞానముగలిగియుండియు, దమకున్నదానితో దృప్తినొందక ధరణీతలంబునంతను బాలింపవలెనని ప్రయత్నములు సల్పుచున్నారు. భక్తులగు పాండవుల మోసపుచ్చి యరణ్యమున కనుపుచున్న దుర్యోధను డట్టివారిలో నొకడు. ఈ భూమి నెందరుపాలించిరో, ఎందరు పాలించుచున్నారో యెందరు పాలించెదరో లెక్కింప నాకే శక్యము గాకున్నయది. భక్తరక్షణమును దుష్టశిక్షణమును గావించుటకై నేనీ కృష్ణావతార మెత్తితిని. మున్ను చేపనై సోమకునిద్రుంచి ప్రాబ

ఉకులను తెచ్చి బ్రహ్మకిచ్చితిని. తాబేలనై మందరపర్వతము క్రిందఁ దూఁడి సురలకు సుధను లభింప జేసితిని. వరాహమునై హిరణ్యాక్షుని వధించి జగమున కేనొక్కఁడనే దేవుడనని తెలియజేసితిని. నారసింహుడనై ప్రహ్లాదుని బ్రోచితిని. వామనుడనై బలిచక్రవర్తిని పాతాళమున కనిపితిని. పరశురాముడనై నృపతుల నణగాడితిని. శ్రీరాముడనై రాతిని నాతిగా జేసి, తాటకిం ద్రుంచి, గాధేయు జన్నముం గాపాడి, రావణుని గూల్చి, దివిజుల భయమును తొలగించి, వాల్మీకివచనములు వృధా గాకుండ జేసితిని. నేడు కృష్ణావతారమున కంసవధమును కౌరవవంశనాశంబును గావించుట నాకు విధాయకము. కనుక భక్తులగు పాండవులకు ప్రత్యక్షమై, ధైర్యమును కలుగ జేసి ద్వారకకు బోయెదను.

(అంత పాండవులు కృష్ణుని గాంచి యిట్లు నుతించుచున్నారు)

(రాగ) కల్యాణి—రూపకము

శ్రీవరగుణ బ్రోవగ వసు-దేవనిసుత గావ దయతో॥ శ్రీవర॥
దేవతాదులందు వాసు-దేవ నీవె యెన్న నుతించు
పావనులను బ్రోచెడి పర-మేశ్వరా యీశ్వరా
ఈశ్వరా అఅఅఅఅ॥ శ్రీవర॥
మానవమూర్తులకును నీవె-నయముల్లైన వాడవురా
తోడుపడర మహాశయా-ంభోజనయనా ఆఆఆఆ॥ శ్రీవర॥
క్షమించెదవు శరణుయనిన-శత్రువునైన మరునయ్యా
యమరనుతా-శుభచరితా-యాన్ రామారెడ్డివరదా॥ శ్రీవర॥

కృష్ణుడు:—భక్తులారా! శకుని మాయచే మీరు సర్వమును దుర్యోధనునికి యోడితిరని దివ్యదృష్టిని తెలిసికొని వచ్చితిని. గడచిన దానికి చింతించిన లాభము లేదు. ధర్మజా! కర్మవశ మెవ్వరికినిదప్పదు.

నాదనామక్రియ—అటతాళము

కర్మవశమెవ్వరికి తప్పదయ్యా-ధర్మజా! ధరలో॥ కర్మ॥

కర్మవశ మవ్వ కెప్ప[illegible] మును [illegible]రమనుచు నమ్మరు

ధర్మ[illegible] ద్రుపదసుతకై [illegible]-[illegible]జులలోనను

ముగ్గు[illegible]చుక [illegible]టు [illegible] యిచ్చలైనను

సిగ్గు [illegible]లు [illegible] వినుము-భువి

శర్మ[illegible]ను పర్త[illegible]ను॥ కర్మ॥

[illegible]లనుండి [illegible]-వ[illegible]పై సుమంతయైనను

నంటు[illegible] జరిగ[illegible]-[illegible] పురుగువలె

[illegible] పాప[illegible]-[illegible]ల నేడు

వం[illegible]రికి గలుగ[illegible] చే[illegible]ను

కంటిని[illegible]కుపిక్ష[illegible]-[illegible] నీ

యింటి[illegible]భము గా[illegible] నీ

వా[illegible]గోసను [illegible]లనీయరు॥ కర్మ॥

కులము[illegible] మెలగుచుండెడి-[illegible]లువారు స్వర్గంబు దొరుకదు

తలపు[illegible]ను నన్ను మదిలోన-[illegible] నన్ను [illegible]ందును

కు[illegible]మతి పసి[illegible]భుపిలోన-నిర[illegible]ంబు [illegible]మది

దలచువారలె య[illegible]జులుగాన-భ[illegible]

జాలకనగ[illegible]కుము రాకూన-[illegible]లపిల నేరికి

తెలియకుండ చరించెదనుగాన-[illegible]

బిలచినప్పుడు పలికెదను గో-పాలువయనుచు [illegible]లుపజాలడు॥ కర్మ॥

శరణుజొచ్చినవానినంతటి-శత్రుడైనను కోపమూనక

కరుణతో కాపాడుచుందును రా-పదిమూడు యేండుల

వరుస [illegible]లు వంచజాలము రా-తరువాత యుద్ధము

జరిపి రాజ్యము నీకొసంగెద రా-సమయంబువచ్చెడి

వరకు తాళుము రామరాట్కవి-వరదుడగు నే నొసగెదనుసిరి॥ కర్మ॥

ధర్మ:—మహాత్మా! తమదర్శనంబుచే మేము ధన్యులమైతిమి. తమరుబోధించిన యీ అమృతవాక్యములు మిక్కిలి యానందమును కలుగ జేయుచున్నవి.

కృష్ణు:—అర్జునా! సత్యసంధుడగు ధర్మజుని యాజ్ఞప్రకారము మీరు సంచరించెదరు. అది నాకు మిక్కిలి సంతోషము.

(జైలాగు) కల్యాణి—చతురశ్ర

అర్జు-నారాయణచిరుతండగునీమే-నల్లునియభిమన్యునిబోషింపుము॥నా॥
శూరుకరుణవీరుడునీయల్లుడు-దూరదృష్టియేమెరుగడుమాధవ॥నా॥
కౌరవనాథునికతమున మేమూ-కానభూమికేగుచుంటి మిప్పుడు
నీరజాక్ష రాక్షసాంతకానిను-కూరిమితోదలచెదమది సతతము॥నా॥
కృ-ధర్మమునుదప్పకవర్తింపుమునీ-తనయునకెన్నడుగలుగదుశోభము॥ధ॥
ధర్మజునానతి దాటకు మాతని-దైవముగాపూజింపుము నీమది॥ధ॥
కర్మఫలము ననుభవింపవలయును-గాన కానకేగరమ్మువీటికి
దుర్మతులగుకౌరవుల దునిమి యీ-ధర్మజునకుపట్టముగట్టెద నీ॥ధ॥

అభి:—నాన్నగారూ మీరెక్కడికెళ్తారు.

జారఝూంటి—తిశ్రజాతి

ఎక్కడికెళ్తారేతయ్యా-యెందుకోసమోబాబయ్యా॥ ఎక్క॥
చక్కనమితాయి రెండులక్కపిరితల్ తెత్తి పెత్తు॥ ఎక్క॥
తేరుయెక్కి నేనమ్మమ్మ-గారి యింతికెల్లుతాను
జోరుగా పరుగెత్తేగుఱ్ఱాల్-మీరు కత్తించియ్యండయ్యా॥ ఎక్క॥
చిన్నిమామదొడ్డిలోన-యెన్నో యావులుంతాయయ్యా
పెన్నాజున్నూ కావాలంతె-యెంతలయినా వుంతాదయ్యా॥ఎక్క॥

అర్జు:—కుమారా! పెదనాయనగారును మేమును అరణ్యములకుబోయి వచ్చెదము. మేము వచ్చువరకును చిన్నమామగారింట నుండుము. (అందరు నిష్క్రమింతురు)

[ప్రవేశము ద్రౌపది, పాండవులు, కుంతి]

ద్రౌప:—ప్రాణేశ్వరా! తమతో నేనుగూడ నరణ్యమునకు వచ్చెదను.

హిందూస్తానికాఫి—తిశ్రజాతి

ప్రాణనాథుసేవ-సతి-పాపములను బాపునిలను॥ ప్రాణ॥
వేణుగానలోలునివలె-విభులను బూజింపవలెను॥ ప్రాణ॥
పడతికి పతియేదైవము-బాయరాదు పతినిసుదతి
పుడమిని వ్యభిచారముగల-పొలతినరకమందుబడును॥ ప్రాణ॥
మీరలు శాస్త్రవిచారులు-మీకెనయనదగువారలు
ధారుణిలోపల లేరని-శౌరియే వచించినాడు॥ ప్రాణ॥

ధర్మ:—కాంతామణీ! నీవన్నది యదార్థమే. కాని

సీ॥ కలువలదొరకాంతి కడలిపోయెడినీవు యెండలో నెట్టుల నుండగలవు
చెలిమికత్తియలతో మెలగుచుండెడినీవు యొంటిగా నేరీతినుండగలవు
పూలపాన్పునని(ద)పోవుచుండెడినీవు పాషాణములనెట్లు పండగలవు
షడ్రసకలితభోజ్యము భుజించెడినీవు దుంపలనెటుల భుజింపగలవు
గీ॥ పుట్టినింటనో ద్వారకాపురమునందొ
సుఖముగా వసియింపుము సుతులతోడ
కానలను సంచరించుట కష్టతరము
పడతి యీ కోరిక మదిని విడువుమింక॥

ద్రౌప:—ప్రాణవల్లభా!

సీ॥ పతిపాదపద్మముల్ ప్రక్షాళనమొనర్చు పడతికి వనములుపట్టెలగును
ప్రాణనాథునిసేవ పరమమోక్షంబను సతికిసూర్యునివేడి చల్లనగును
విభుడె(శ్రీ)విభుడను వెలదికి క్రూరమృగములన్నియును చెలికత్తెలగును
కాంతునిసేవించు కాంతకుకాంతారసీమయే నెమ్మోగుబాగీసుయగును

గీ॥ చంద్రమతిపోదె యల హరిశ్చంద్రుతోడ
నలునితోగూడి దమయంతి మెలగలేదె
జనకసుత రామచంద్రుతో జనదె వనికి
పతినివిడచుట పడతికి బాగుకాదు॥

జీవితేశ్వరా! రామావతారమున శ్రీకృష్ణభగవానుడే పెక్కు-కష్టము లనుభవించెను. మనుష్యమాత్రులమగు మనకు కష్టములు కలుగు టాశ్చర్యముకాదు. లలాటలిఖిత మెవ్వరికిని దప్పదు.

బేహాగ్—ఏకతాళము

1 ధాత వ్రాతతప్పబోదు నాథ-అల వి॥ ధాత॥
సీతయు శ్రీరాముడు వని-జేరి బ్రతుకలేద॥ ధాత॥
2 నీతిలేనివాడు-యా-నీచరాచవాడు-యా
రీతిగ మిము మోసపుచ్చె-రేడా వగపేల॥ ధాత॥
3 లక్క-యింటనుంచి-మిము-యుక్కడంపనెంచి
చిక్కకమీరుండుటచే-జేసెనిటుల నేడు॥ ధాత॥
4 ధర్మరాజటంచు-నీ-ధరజనులు నుతించు
నిర్మలమతివగుటచేత-నీ కెజయముకల్గు॥ ధాత॥
5 రామి రెడ్డినేలు-రఘు-రాముడు మననేలు-నీ
భూమిని శ్రీకృష్ణుండై-పుట్టెనుగదయాతడా వి॥ ధాత॥

ధర్మ:—తమ్ములారా! పాంచాలినిగూడ తీసికొనిపోవుదము.

అందరు:—చిత్తము. చిత్తము.

ధర్మ:—అమ్మా! అడవికిబోయివచ్చుటకు మా కాజ్ఞనిమ్ము.

కుంతి:—కుమారా! సత్యము దప్పకుండ సంచరించితిరేని మిమ్ము సర్వేశ్వరుడే రక్షించును.

జంఝూటి—ఏకతాళము

నాయనా ధర్మన్న-న్యాయమే జయమన్న॥ నాయ

కాయ మెన్నటికైన-కాటికేగునిశ్చయముగ॥ నాయ॥
మాయద్యూతమాడినాడు-మగువను నిందించినాడు
హేయసౌఖ్యములనుగోరి-హీనుడగు సుయోధనుండు॥ నాయ॥
కాననమున బారయేండ్లు-గడపి కౌరవులకుమీాదు
కానిపింపకుండ కొంత-కాలముండిరండిపురికి॥ నాయ॥
మాద్రికుమారులు యిరువురు-మాట లేమెరుగనివారు
భద్రముగాజూడుము నీ-ప్రాణముగా నెంచుము నా॥ నాయ॥
మునులసేవ జేయుమయ్యా-ముదితను నిందింపకయ్యా
దనుజులు మోసంబుచేయ-దలచెదరిది మరువకయ్యా॥ నాయ॥
రామిరెడ్డికవివరదుని-ప్రేమతో స్మరించుఘనుని
క్షేమియులోభంబురాదు-చీమయైనగుట్టదురా॥ నాయ॥

బిడ్డలారా! దేవకీనందనుని డెందములం దలంచుచు సుఖముగా పోయిరండు.

అందరు:—చిత్తముతల్లీ! పోయివచ్చెదము. (నిష్క్రమింతురు).

[ప్రవేశము చలమయ్య, శిష్యుడు]

చల:—అబ్బబ్బబ్బా! మాయికడుపునొప్పి అంతకంత కెక్కువౌతోంది. ఒరేశిష్యా!

క॥ బొబ్బట్లు మిగులతింటిని అబ్బా కడుపుబ్బిపోయె నబ్బబ్బబ్బా!
డబ్బానేతినిముంచిన అబ్బా యీా కడుపునొప్పి అగపడదుకదా!॥

శిష్యా! నా మాట నీ మాటలో కలియగట్టి, ఈ గొడుగు చేత్తోబట్టుకొని నెమ్మదిగా నడిచిరారా! దీనితల్లీబొడ్డూ పొక్కిన కడుపునొప్పి పేగులు వడెట్టేస్తోంది. అబ్బబ్బబ్బా!

శిష్యు:—ఈ మాటే మోయలేకపోతూన్నాను. ఆ మాట కూడా యెక్కడీడ్చగలనండి. ఆకకొద్దీ తింటే అలా వుంటుంది. కోమ

టింటికివెళ్ళి వాస్తూ, ఉప్పు తీసికొస్తాను. నమిలి కొంచెం నీళ్ళు త్రిమ్మింగండి! కాస్సేపటికి నిమ్మళిస్తుంది.

చల:—ఆవగింజంత కాఫీవుంచే అరస్సై ఆవళ్ళే తిందునురా. వెలితిలేకే యిల్లా యేకుస్తున్నాను. అబ్బబ్బబ్బా!

శిష్యు:—తినేటప్పుడు కంఠందాకా తింటారు. అరిగిందాకా అలా అగోరించాలి నడవండి. విస్తరంట దగ్గరనుంచి మీరు లేవడమే కష్టమనుకున్నాను. ఎలాగో తం...ుపడి లేచేరు. ఆ పసుపుకలిసిన బియ్యము, ఆ వంకాయలు, ఆ బీరకాయలు, ఆ దొండకాయలు, ఆ గుమ్మడికాయముక్కలు, ఆ మునక్కాడలు, అవన్నీ పోగుచేసి మూటగట్టి నా నెత్తిమీద పడేసేరు. మోయలేనంట మొత్తుతా నటాంటారు. కష్టంనాది. కాసులుమీవి.

చల:—ఓరిపిడుగా! ఎంతవుహావుందిరా నీ కడుపులోను. ఈ తెలివితేటలు చదువుసంధ్యల్లో వుంచే బాగుంచుంది. అబ్బబ్బబ్బా!

శిష్యు:—చదువు మీ రెప్పుడైనా చెపితేకాదూ!

చల:—చెప్పడానికి కాళీవుంచేకాదమరా! ఈ అమావాస్య వెడితే ఆషాఢం వస్తోంది. అది అధికమాసమ్మొంది. రెండుమాసా లెక్కడా పనుండదు. తీరిగ్గా కావలసినన్నిపాఠాలు చెపుతాను. చదువకపోతే చింతబరికెలతో చితుకగొడ్తాను.

చంచయ్య:—(ప్రవేశించి) ఓహో! చలమయ్యశాస్త్రులుగా రెక్కడికెల్తున్నారేమిటి? నీట్లోతాబేలులాగు నెమ్మదిగా నడుస్తూన్నారు.

చల:—(తిరిగిచూచి) నీవా చెంచయ్యబావా! మన శాస్త్రులుగారింట్లో వివాహమ్మొంది; వెళ్లివస్తూన్నాం. తమ రెక్కడికి?

చంచ:—నేనాండి! యుధిష్ఠరమహారాజుగారరణ్యాలకుపోతూన్నారషకాదూ! వారితోకూడాపోతే యేదో వేళకింత ప్రసాదం పడేస్తారలాని వెడ్తూన్నాను.

శిష్యు:—గురువుగారూ! మనముకూడా వెళదాంరండి.

జంగ్లా—ఆదితాళము

లెండిలెండి చనుదముచనికి-దండిగ పాండవులిడెదరుబోనము॥ లెండి॥
పిండివంట లెన్నన్నోరకముల-వండిపొట్టనిండబెట్టు ద్రౌపది॥ లెండి॥
కోరినంత నేయిబోయుమందురు-గారెలుబూరెలు చాలాయుండును
కూరలన్న హాయిహాయిపప్పును-గోంగూరను వంకాయపచ్చడిక
బీరకాయకూరయు ప్రతిరోజున-నేరుపుతో జేసెదరయ్యాయిక॥ లెం॥

చల—వెళదాంలేరా! తొందరపడకు. నెమ్మదిగా వెళదాం నడవలేను. (నిష్క్రమింతురు)

[ప్రవేశము:—పాండవులు, బ్రాహ్మణులు]

ధర్మ:—సోదరులారా! పదమూడేండ్లు కడచినపిమ్మట యుద్ధమొనర్పవలసివచ్చునని నా నిశ్చితాభిప్రాయము.

భీము:—అన్నయ్యా! నేనొనర్చు ప్రతిజ్ఞనాలకింపుము.

గీ॥ వనములందున పన్నెండువత్సరములు
గడపి యజ్ఞాతవాసము గడపి పిదప
ధార్తరాష్ట్రుల నాగదా దండమునకు
బలియొనంగెద నిదె నాదుప్రతిన మనుజ॥

అర్జు:—అగ్రజా!

గీ॥ కవ్వడినిజంపు మొనగాడు కర్ణుడంచు
నెంచి దుర్యోధనుడు కర్ణుబెంచుచుండె
కర్ణునింజంపి సైన్యమున్ గాల్చివైచి
సంతసము గూర్చెదనునీకు సచ్చరిత్ర॥

ధర్మ:—సోదరులారా! దుర్యోధనుడు మన నెంత దూషించి నను మనము వానిని దూషింప దలంపరాదు. దూషించునదియు దూషింపబడునదియు భూషించునదియు భూషింపబడునదియు నారాయణస్వరూపమే. కనుక దూషణ భూషణములు పాటింపదగదు. నారాయణ నామస్మరణ మొనర్చుచు కాంతారమున కేగుదమురండు.

(అందరు కలిసి)

జంఝూటి—చతురశ్రజాతి

నారాయణస్మరణసల్పువారికి నాకము సులభముగా దొరకున్॥ నా॥
నారద సనక సనందాదుల నిల-గారాబమ్మునగాచిన శ్రీహరి॥ నా॥
సర్వముతానై సర్వజగంబుల-జక్కగాను పుట్టించుచు బ్రోచుచు
నిర్వికల్పుడై నిరంజనుండై-నిఖిలజగములను నేలుచునుండెడు॥ నా॥
శ్రీరామా రామాయని నిరతము-చిత్తములో దలచుచునుండే
వారికి మోక్షము నొసగుచునుండును-వారిజనేత్రుడు ధరలోన
నేరము లెన్నియొనర్చిన భక్తుని-నిరసింపడు పరమాత్ముడు దుష్టుల
చీరుకండలను కాకులు గద్దలు-జేరి నరకమందు నిశ్చయంబుగ॥ నా॥

(అని పఠించుచు నరణ్యమున కేగి యొకచోటకూర్చొని యుందురు)

దూర్వాసుడు

నాదనామక్రియ—త్రిశ్రజాతి

మాయలోబడి మోసపోకండి-సుతులార మీరలు-తోయజాక్షుని
మదినిదలచండి-కాయమేస్థిరమనుచు నెంచి-హేయసౌఖ్యములనుభ
వించి-కాయజుని తాపంబు చేతను-కనులుగానక తిరుగకండి॥ మా॥
సత్యమేజయ మొసగునమ్మండి-సుతులారమృత్యువు-నిత్యమును దరి
నుండు నిజమండి-పైత్యవాత శ్లేష్మముల చేపాడుపడునీమాయకాయ
ము-బల్యమేమియు చేతబట్టదుప్రాణములుపోయెడిసమయమున॥ మా॥
పంచభూతము లైదుగూడంగా-నవద్వారములుగల-పంచయామెను

నెంచిచూడంగ-పంచశరుసుశరములు వేయగ-పతియుసతియుచురతు లుసల్పగ-కొంచెముగ పింపంబుగలుగును-యంచయానహృదయము నంచున॥ మాయ॥ తల్లిదండ్రులు దైవసములండి-సుతులార వారిని-నెల్లపుడు పూజింపవలెనండి-యిల్లునిడుటకు సంగనీయక-యెల్ల వాకిలి చేర్పుమండెను-నెల్ల నెందరో మునులుచూచిరి-యుల్లమా మున నుండు నిజమిది॥ మాయ॥

[అని పాడుచు వెనుక శిష్యులుపాడుచుండ దూర్వాసుడు ప్రవేశించును]

పాండవులు:—మునివర్యా! నమస్కారము.

దూర్వా:—రాజేంద్రా! అన్నమునం దాసక్తిగలిగి పదివేల మంది శిష్యులతో నీదరి కరుదెంచితిని. మాకందరికిని షడ్రసోపేతముగా నీవు భోజనము పెట్టవలెను.

ధర్మ:—మునివర్యా! తమదర్శనంబుచే మేము ధన్యులమైతిమి తమవంటి తాపసులకు విందొనర్చుటకంటె నెక్కువ పుణ్యకార్యమింకొకటి లేదు. తమయాజ్ఞను శిరసావహించెదను.

దూర్వా:—సరే! మేము స్నానమునకేగి వచ్చెదము. ఇంతలో సమస్తపదార్థములును సమకూర్చియుంచుము. లేనియెడల నిన్ను శపించెదను. జాగ్రత.

(అని శిష్యులతో దూర్వాసుడు నిష్క్రమించును)

ధర్మ:—ద్రౌపదీ! కడవలయందన్న శాకము లున్నవా?

ద్రౌప:—నాధా! ఏమియు మిగులలేదు.

ధర్మ:—అయ్యో! ముని ముక్కోపి. ఏమిచేయుదము.

ఖలువా—ఏకతాళము

చందనగంధి-యతి-శ్రేష్ఠుండు నరుగుదెంచు॥ చంద॥
విందునొసగకుండిన మన-నందరి శపియించునుముని॥ చంద॥
సుందరి పదివేలశిష్యు-లుందురుమునివెంట వారి
నందరి నెటుతృప్తిపరతు-ననలే లేకుండెతిండి॥ చంద॥

ద్రౌప:—స్వామీ! విచారింప నేల?

ఎందుజూచిన-నందకుమారుండె కలడు॥ ఎందు॥

డెందములఁ దలచిన మన-నందముగా నతడు బ్రోచు॥ నెందు॥

అన్నంబును శాకములును-అరనిముసములో గలుగు జ

గన్నాయకుడగు కృష్ణుని-తిన్నగ మదిదలచిన ధర॥ నెందు॥

నల్లమిల్లి రామిరెడ్డి-తనయము రక్షించు రేని

యెల్లమునం దలచువాని-కుండదు లోభంబునాథ॥ ఎం॥

నాథా! నాకు సెలవొసంగుడు. ముని వచ్చుసరికి వంటచేసి సిద్ధముగా నుంచెద.

ధర్మ:—మంచిది. వేగముగా సిద్ధపరుచుము.

ద్రౌప:—(రెండుగులు మునుకునకు వైచి)

బేహాగ్—ఏకతాళము

ఎందుడాగియుంటివో ముకుంద-నేను! ఎందు॥

విందుచేయరార మునికి-వేగ మెగోవింద॥ ఎందు॥

కౌరవేశ్వరుండు-నను-కష్టపెట్టినపుడు

చీరెలొసగి బ్రోచిన నా-చిన్నియన్న రార॥ ఎందు॥

ఇంతితోడనైన-వచి-యుంపకుండ పయనమై

దంతినిరక్షించిన కో-దండరామ నీవు॥ ఎందు॥

మంచివారి నెపుడు-ప్రే-మించెడి నీవిపుడు

పంచభక్ష్యముల నొసంగి-బాధ మాన్పుమన్న॥ ఎందు॥

నల్లవాడరార-నీ-చెల్లెలి నోపిర

నల్లమిల్లి రామిరెడ్డి-నాదరించు శౌరి॥ ఎందు॥

కృష్ణు:—(ప్రవేశించి) సోదరీ! క్షేమముగానున్నావా?

ద్రౌప:—అన్నయ్యా! నమస్కారము. ఆత్మారాముండవును ఆద్యంతశూన్యుడవును, కైవల్య దానసమర్థుడవును, గాలమాపకుండ

వును, సర్వసముండవును, నను నిన్ను నమ్మియున్నవారికి కొఱత యుండునా? జన్మకర్మహీనాన్యుండవగు నీవు సకలప్రదేశములయందును భక్తపరిపాలనార్థమై సంచరించుచుండ భక్తులకు భయముండునా?

కృష్ణు:—అమ్మా! ఆకలియగుచున్నది. అన్నముపెట్టుము.

ద్రౌప:—మహాత్మా! నా మొర నాలించి విచ్చేసితివని నే నెరుంగుదును. సకలజీవులను నీవేగదా సాకుచున్నావు! నీ వొసంగిన పదార్థమును ముందు నీ కర్పింపకుండ నే నెన్నడును భుజించను. పర్ణశాలలోనికి పోవుదము రమ్ము.

(అనువుడు పర్ణశాలలోనికి బోవుచున్నారు)

గానుగకీర్తన

పర్ణశాలనుజొచ్చెను-శ్రీకృష్ణమూర్తి॥ పర్ణ॥
బంధునాకునొకటిమ్మ-భక్తిం జేసెనునమ్మ
తొలగు నాకలిబాధ-కలిగీయనుచు తాను॥ పర్ణ॥
కడవలలోపాలు-కలిగిన వెన్నయు
కడుపునిండెనగ-కరిరాజవరదుడు॥ పర్ణ॥

[పాండవులును కృష్ణుడును ప్రవేశించుచున్నారు]

పాండవులు:—జగద్రక్షకా! వందనము వందనము.

కృష్ణు:—భక్తులారా! మీ కోరిక ఫలించుగాక.

ధర్మ:—మహాత్మా! వటీరవృక్షముగల వనమునకు పరిమళ మబ్బినట్లు మీ బాంధవ్యముచే మేము ధన్యులమైతిమి. దేవదేవా! నీవు మా కొనరించిన మహోపకారముల నెన్నటికిని మరువజాలము.

సీ॥ ఇరువదిమూడేండ్లు యింద్రప్రస్థంబుకు పాలింపజేసిన ప్రభుడవీవె
జలములోబడి యసురుల బాయమునుండి మా భీమునిగాచినసామివీవె
మత్స్యయంత్రముగొట్టి మగువనార్జించిన నాడు బాసటయైనవాడవీవె
లక్క-యింటను సెగలుప్పొంగ బాధనుండి గాచిరక్షించిన ఘనుడవీవె

గీ॥ ద్రోవదికి చీరెలొసగిన దొరవునీవె
కవ్వడికి సుభద్రను సతిగా నొసర్చి
నట్టివాడవు నీవె యీ నట్టడవి
యందు మము నాదరించెడి యయ్యనీవె.

కృష్ణు:—బావా! దూర్వాసుడు వచ్చుచున్నాడు. వస్త్రస
చేయింపుడు. నేను పోయెదను. (అని కృష్ణుడు తిరోహితుడగును)

ధర్మ:—ఆహా! అవతారమూర్తి యెంతలోనదృశ్యుండయ్యెను!

కీర్తన

1 రామారవికులసోమా సద్గుణధామా సంగరభీమా
కామజనకనిన్ను నమ్మినారము-కాపాడుమురఘురామా॥ రామా॥
2 పంచభూతములు సకలప్రాణులును ప్రపంచమంతయునీవె
పంచశరాకారా త్రిమూర్తులుగ బరగెడివాడవునీవె॥ రామా॥
3 చేపరూపముదాల్చి సోమకునిరూపుమాపితివిదేవ
నీపుమీదకొండమోసితివి తాబేటివై మహాదేవ॥ రామా॥
4 హరీయంచు బల్కరింపగా ప్రహ్లాదుని బ్రోచితివయ్య
కరినిగూడ నరగనేగి యట్లుతెకాచినావు రామయ్య॥ రామా॥
5 నల్లమిల్లి రామిరెడ్డినరదా చల్లగనేలుముమమ్ము
యుల్లమందు స్మరియించువారిపై యుంచు నీకటాక్షమ్ము॥ రామా॥

[అని శిష్యులతో పాడుచు దూర్వాసుడు ప్రవేశించుచున్నాడు]

దూర్వా:—రాజా! వంటలన్నియు సిద్ధపరచితివా!

ధర్మ:—చిత్తము. దయచేసి భుజింపుడు.

దూర్వా:—మంచిది. మీరైనగునుగూడ రండు.

అందరు:—అటులనేవచ్చెదము. (అందరును నిష్క్రమింతురు)

తోహర—పర్ణశాలలో వస్త్రసజేసెను పాంచాలరాజతనయ
పూర్ణపుబూరెలు గారెలు జిలేబి బోండిమున్నగు నవరయు

సాపడి దూర్వాసుడు నెమ్మనమున సంతోషంబును జెంది
భూపు యుధిష్ఠిరు నీపరి దీవించును ఘనపరచి యెసగను బొంది
దనశిష్యసంఘముతో నిట్టగాను సాపడి మునివరు డేగెను
అని ధర్మజునకు చెప్పి శిష్యులతో వనమునకు పోవుచుండు

[(ప్ర)వేశము సైంధవుడు (ప్ర)వేశ]

సైంధ:—(తనలో) ఆహా! ఏమి నా యదృష్టము! వేటాడ వచ్చిన నాకు నీ బోటి లభించినది. ఈపాంచ భర్తలు వేటకుబోయి యున్నారు. మంచిమాటలచే నీమె మనస్సును కరిగించి హాస్తినాపుర మునకు తీసుకొనిపోయెదను. (పైకేగి) ద్రౌపదీ! నీవు నీ భర్త లతో కలిసివచ్చితివా! వారేరి? నన్నొంటరిగా విడిచి యెచ్చటి కేగిరి?

ద్రౌప:—అన్నయ్యా! మీ బావలు వేటకుబోయిరి. భగ వంతుని నమ్మియున్న వారి కెచ్చటనున్నను భయములేదు.

సైంధ:—నిజము. కాని, ఆహా! అరణ్యములో నుండుట తగదు. మీరీయరణ్యములకు వచ్చినదే తప్పు. నాగరికయున్న బోరా నిచ్చెదనా!

ఉ॥ కట్టుపు యోధనుండు కాము నెంచనగునాయకి బలిపించనా!
పుట్టినయింటికేగు మరి పోవకయుండిన నమ్ము వేగ నా
పట్టణమునకు నుందరులను భామలు కొలువనుండ బోడి యూ?
యెట్టులనింత ప్రాణములు యీవనభూమిని నీవుయున్నచో॥

ద్రౌప:—సోదరా! పతిభక్తిగల పడతి యెచ్చటవసించిన నేమి? నా భర్తలను విడచి యెచ్చటికని రాను.

సైంధ:—(తనలో) నా పాచికలో పడునటుల లేదు. ఏమిచేయుదును. ఖడ్గము నిచ్చట విడచిపెట్టి రథము నెక్కిపోయెదను. దాని నీమె నా కందీయవచ్చినప్పుడు పట్టుకొని రథముపైనుంచి తీసు కొనిపోయెద. (ప్రకాశముగా) అమ్మా! పాండవులు వచ్చుసరికి చాల ఆలస్యమగును. నే బోయెద.

(అని కత్తి విడిచిపెట్టి రథము నెక్కి పోవుచున్నాడు)

ద్రౌప:—(తనలో) సైంధవుడు కత్తి నిచ్చట విడిచిపెట్టి పోవుచున్నాడు. (పైకి) అన్నయ్యా! కత్తి మరచిపోతివి! ఇదిగో!

సైంధ:—అమ్మా! ఇటు తీసికొనిరమ్ము.

(కత్తిపట్టుకొనివచ్చెడి ద్రౌపదిని సైంధవుడు రథముపైనుంచుచున్నాడు)

ద్రౌప:—అన్నా! నీకింత విపరీతబుద్ధి పుట్టినదేమి? కన్నులు కనుపించవా?

సైంధ:—కనుపించ కేమి? కనుపించియే చక్కదనముల చుక్కవగు నిన్ను గొనిపోవుచున్నాను.

ద్రౌప:—కృష్ణా! భక్తపాలసత్కృష్ణా! రక్షింపుము రక్షింపుము.

ధన్యాసి—చతురశ్ర

అనుజాదనుజారాతీరారా చనట సైంధవుని నడ్డుటకు॥ అను॥
అనఘానానాథులు దరిలేమిని-నారసినను గొనిపోవుచునుంటాన్ ॥అ॥
నానా యెచ్చోటను పాండవులు-న్నారో తెల్పుము వారలను
క్రన్ననబంపుము తంద్రి భీముని-కాపాడును కరిసేలన భంగిసి॥ అను॥
యిలపై పాషాణంబై యుండిన-యింతిని బ్రతికించగలేదా
కలుషాత్ముండగు రావణునిగూల్చి-కాంతను గొనివచ్చితి కాదా
వలువలిచ్చి నను బ్రోచిన తేడా-వలరాజును ప్రేమించెడివాడా
కలనైనన్ నినుమరువగలేదో కంజాతాననుగావుము వేగ మె॥ అను॥
భయమువిడిచి యీ పాపాత్ముడునను-బలిమిని గొనిపోవుచునుండెనురా
రయమునగావనిచో మరణించెద-రామిరెడ్డి వరదా రక్షింపుము॥ అ॥

(సైంధవుడును, ద్రౌపదియు నిష్క్రమింతురు)

[ప్రవేశము పాండవులు]

ధర్మ:—భీమసేనా! మీరు నలువురును క్రూరమృగంబుల గొట్టుచున్నతరి, నేనా వటవృక్షము క్రింద నిలుచబడి యుంటిని, అప్పుడు గోపాలకృష్ణుడు గరుడ వాహనము నెక్కి, గగన మార్గమున వచ్చి

చ॥ వెలదిని కాననొంటరిగ వీడి చరించుట మీకు న్యాయమా
తులువ జయద్రథుండిపుడె ద్రోవదినిం గొనిపోవు చుండె మీ
బలుడగు వాయునందనుని బంపుము వేగమె యాతడైనచో
కలికిని నాజయద్రథుని గాంచు రయమ్మున పాండవాగ్రజా!॥

అని పలికి యదృశ్యుండయ్యెను. పిమ్మట నిచ్చటికివచ్చి వెదుకగా ద్రౌపది కనుపించలేదు. త్వరగాపోయి తీసుకొని రమ్ము.

(తైలాగు) త్రిశజాతి—జోడి

ధర్మ:-త్వరగ జనుము భీమ-మన-తరుణిన్ కనుగొని రమ్మ॥ త్వర॥
గరితనుగొన్ని చనిన-యా-కరినుని సైంధవుని
పరగ నిటకుగొనిరమ్మా-జడిపింపకు సుంతయైన॥ త్వర॥
అరయ బావయగుటమనకు అతనిజంప మదిదలపకు
నిరతము దుశ్శలసుఖంబు-నరయుట మన కర్తవ్యము॥ త్వర॥

భీము:-సరిసరిధర్మన్న-కదు-చాద స్తమువడకన్న॥ సరి॥
పరువు లేనివాడు-మన-బాంధవుండుకాడు
మరచితివా సుయోధనుని-మాయచేష్టలన్నింటిని॥ సరి॥
పార్థా మన యన్నగారి-పలుకులాలకించితివే
మర్దించుటమాని వాని-మర్యాదగగొనిరమ్మనె॥ సరి॥

అర్జు:-అలుకగొనకుమన్న-మన-యన్నమాట వినుమన్న॥ అలు॥
సలుపవలయు మనము-యీ-సజ్జనునికిముదము
గలుగజేయుకార్యములను-కానిమారుపలుకకింక॥ అలు॥
చెలియలనెడిమాటనైన-దలపక గొనిపోయెగాన
ఘలవేల్పులు చూచుచుండ-యీతడేనిధించుశిక్ష॥ అలు॥

భీము:-నల్లమిల్లిరామిరెడ్డి-నెల్లపుడును బ్రోచెడి శ్రీ
వల్లభు మదిదలచుచు చని-వచ్చెద చెచ్చెర ననుజా॥ సరి॥

అగ్రజా! మీ యాజ్ఞ ప్రకారము సైంధవుని దీసికొనివచ్చెద.

ధర్మ:—మంచిది. పోయిరమ్ము.

(భీముడు నిష్క్రమించును)

తోహర— గాంధపుసూనునిగాంచి సైంధవుడు గడగడగడగడ వణకెన్
యేమువనేటికి రమ్మనిభీముడు యీడ్చుచునిట్లులబలికెన్

భీము:—(సైంధవుని యీడ్చుచు)

కమాచి—ఏకతాళము

ఇదియాసాహసము పారుబోతా-నీకు॥ ఇది॥
మదిదలపవు చెలియలునెడి-సూటనైన ఛీఛీ॥ ఇది॥
చదిపెద మా ధర్మరాజు-సెలవునుగొని నిముసములో
పద పద తులువాయిక మా-భ్రాతలదరి కతిత్వరగా॥ నిది॥
కన్నులు కనిపించవటర-సన్నుతాంగినిం గొనిచను
చున్నవిషతునా-నిన్నిక-తన్నకుందునా
పన్నులురాలగను-నిక-గాదెవ దయగొనను-తల
నున్నగగొరిగించెదరా-సున్నము సలదించెద నీ॥ కిది॥
కలుషాత్ములసోదరి నీ-కులసతి యగుటంజేసియె
తలచితివీలాగు-తొల-గును నిజముగ గాగు
కలనైననుమరువవు నా-బలమగు గుద్దు చవిగొన్న
తెలిపెద్దనిదిగో చూడుము-కొలదిగాను గాచికొమ్ము॥ ఇది॥

(అని ఒక గుద్దు వేయగా సైంధవుడు పడిలేచును)

సైంధ:—మహాప్రభూ! ఈ గుద్దులో నాకు బుద్ధివచ్చినది. ఎన్నడును మీ జోలికిరాను. నీ పాదములకు దండము. నన్ను విడచి పెట్టుము.

భీము:—ఛీఛీ! దుర్మార్గుడా నీ మొహ జాలిగొనరాదు.

(మరల గుద్దువేయబోవును)

ధర్మ:—(జూచి) భీమా! తప్పుతప్పు. ఈ పందపైనా నీపరాక్రమముజూపుట.

సైం:—స్వామీ! అపరాధిని రక్షింపుడు.

(అని ధర్మజుని కాళ్లపై బడును)

ధర్మ:—జడువకుము. జరిగినసంగతి చెప్పుము.

కాంభోజి—ఏకతాళము

సైం:-స్వామీ దుర్మార్గుడను-నల్పనాడను తప్పు
నేమీ సేయుదు భూవరా-దండము॥ స్వామీ॥
భీముండు వేసినాడు-పెద్దగుద్దు బుద్ధివచ్చె॥ స్వామీ॥
వేటనాడవచ్చితి ని-చ్చోటను నొంటరిగనున్న-బోటిజోడ మాట
లాడితిగా -సాటివారిలోన నీకు-లోటుయౌనటంచు యొంతో-మాట
గాను దూలనాడితిగా
బూటకముల లెక్కగొనక-పూబోడియరచె గట్టిగ
కాటికిబంపకుము నీదు-కాళ్లు పట్టుకొంటినయ్య॥ స్వామీ॥

ధర్మ:—సోదరులారా! శరణుజొచ్చినవానిని జంపుట క్షత్రధర్మముకాదు. కనుక వీనితలను గొరిగించి సున్నపుబొట్టులపెట్టి పంపివేయుడు.

అందఱు:—చిత్తము. అటులనే చేసెదము.

(అట్లుచేసి విడచిపెట్టుదురు)

చిత్రరధుడు

(చిత్రరధుడు దుర్యోధనునికట్టి తీసికొనిపోవుచుండును)

దుర్యో:—గీ॥ రాజులకు కప్పమువిధించు రాజునయ్యు
మహిని గంగాసుతుని మనుమండనయ్యు
చిత్రరధు చేతిలో నేడు చిక్కినాడ
దేవమా యింతవచ్చుట దలపనైతి॥

ధర్మ:—అనుజులారా! మన దుర్యోధనుని గంధర్వులు కట్టి తీసికొనిపోవుచున్నారు. అదిగో! కర్ణాదులు కాలికొలది బరుగిడు చున్నారు. మీరుబోయి విడిపించుకొని రండు.

భీము:—పెట్టరాని కష్టములుపెట్టి, పలుకరాని దుర్భాషలు పలికి, చేయరాని దుష్కార్యములుచేసిన దుర్మార్గునికి సహాయపడుట కంటె గంధర్వునకు తోడ్పడుట యుత్తమము.

అర్జు:—ఔను. పాముకు పాలు పోసినను విషమే పెరుగును.

ధర్మ:—పెదతండ్రికుమారుని పగవారు బాధించి తీసికొని పోవుచుండ చూచుచు నూరకుండరాదు. మనలో మనకెన్నివిరోధము లున్నను యితరులమీద కేగునప్పుడేకము కావలెను. మీరు చనకున్న నేనే చనెదను. (అని వెళ్లబోవును)

అర్జు:—అగ్రజా! ఆగ్రహింపకుము. నీమాట దాటువారము కాము.

ఉ॥ ఎవ్వడువచ్చి పోరినను యిప్పుడెదెత్తుము కౌరవేశ్వరుల్
నవ్వుమ రెల్లవారలును నగ్రజునానతి దాటు క్రూరులల్
కవ్వడి భీము లిద్దరును కాయములోపల గాలియుండగా
చివ్వకు నిన్నుబంపరని చిత్తములోన దలంచు మగ్రజా!

(పాంగు) శంకరాభరణము—త్రిశజాతి

భీము:—తొందరపడెదేల ధర్మజా-నేనె
యొందరు గంధర్వులున్న త-సందుగ వధియింతుల్॥ తొం॥
ఖలుడగుదుర్యోధనుండు-కాననమునకంపె మనల
కులసతి వలువలవలచెను-క్రూరుడని నేనంటిల్॥ తొం॥
మూడుజగము లెత్తివచ్చి-మ్రోలను నిలుచున్నగాని
చూడుము గంధర్వగుంతు-సూటిగ నన్నా-నేచం
డాడెదనన్న-అలుక-బూనకుమన్న-పార్థుడు
కూడనెయున్న-లోకము-వడకు-వడకు-డికిగ-డగడ॥ తొం॥

ధర్మ:—త్వరగా నేగి గంధర్వుని కట్టి తెంము. లెంగు. పొండు వేగముగా ౨౨౧.

భీము:+అర్జు:-చిత్తము. నిమిషములో వచ్చెదము.

(గంధర్వుదరి కేగి)

భీము:—గీ॥ ఓరి గంధర్వులార మీా సేగుపైని
మాసు యోధను బంధింప మగతనంబ
వచ్చుచున్నాడ నేను విన్వచ్చు గూడి
కరుతలి గుమారుడను నన్ను మెరుగ రేమొ॥

అర్జు:—చిన్నన్నా! వీరితో బోరుటకు నే నొక్కడనే చాలుదును. నీ వూరకొనుము.

(జైలాగు) భూపాల—ఏకతాళము

అర్జు:—రారాజునోడించినావ-నిన్ను-గణమునగూల్తు గంధర్వా
చిత్ర:—నీరునాగ్నాగులంత-నీని-విడిచిపోయిరి నీవుయెంత
అర్జు:—చంద్రదనాశజాలము మేము-నీకు-జంకు కష్టాదులముకాము
చిత్ర:—ఇంద్రుపెంపెనుమున్న వీర-కౌర-వేంద్రునిగతిపట్టుపోర
అర్జు:—బాగుచైతే రాచికొమ్ము-నీ-పని పట్టగల దీశరమ్ము
చిత్ర:—గెంటిపైచితివయ్యా నన్ను-నీ-కెనయైన దొర నెరుగమున్న

అర్జునా! నేను చిత్రరథుడను. నీ స్నేహితుడను.

అర్జు:—నీ వెవ్వరైనను రారాజును రక్షించుట మాకు విధియై యున్నది.

ధన్యాసి—ఆదితాళము

చిత్ర:-ఏమిన్యాయామిదివత్సా-ను-మ్మెదిరించుటభీభత్సా-నీ॥ ఏమి॥
మేముపాకశాసనుమ్రోలకు నీ-సామినిగొనిపోవుచునుంటిమి నీ॥
అర్జు:-సామినిమొగుకుమీాదు-గొని-చనుచుంటిరియీాతీరు-యీా॥ సామి॥
ఏమితప్పానోనరించెమీాకు పగ-యేలగల్గె నీతనిపై చెపుడీ॥ సామి॥

చిత్ర:-తప్పులు కుప్పలుగాఁ గలవి నే-జెప్ప నేల నీవే యెరుగుదువో
యొప్పులకుప్ప యీతఁడు మిముగని-యోర్వలేని మూర్ఖుఁడని
యెరుగవా॥ ఏమి॥

అర్జు:-తప్పు జేసినను నీతఁడు మా పెద-తండ్రికొడుకు కావున మన్నించెద
ముప్పువచ్చె పోపొమ్ము నీవిఁక-తప్పనయ్య మా యన్న యానతిని॥ సా॥

చిత్ర-మాయ ద్యూతమాడి మీ సురాజ్యమ్ము హరించె నీతఁడు గ్రాసదిమీను
హేయంబుగఁ జూచ నెంచుచుఁ జ్చిట-కేగుదెంచె డాంబికముగ పార్థా॥ ఏ॥

అర్జు:-ధర్మరాజు యానతి మేమెన్నఁడు-దప్పజాలమయ్యా చిత్రరథా
నిర్మలాత్ముఁడైన యన్న యుండఁగను-నీవు రస్మూ మాటలాడవచ్చును॥ సా॥

చిత్ర:-మేలు చేయవచ్చితిమి యుధిష్ఠిరు-డేల కంపె మిమ్ముల నామీఁదికి
చాలుచాలు యాతఁడు చాదస్తుఁడు-గేలి చేతురెవరైన నరుఁడ వింక॥ ఏమి॥

అర్జు:-నల్లమిల్లి రామిరెడ్డి వరదుఁడు-చల్లగ నేలుచునుండును మమ్ముల
అల్ల బ్రహ్మయైనగాని యెన్నఁడు-హాని చేయజాలఁడయ్య సామీ॥ సా॥

చిత్ర:—ధర్మరాజుదరి కేగుదము. రండు.

అర్జు:—మంచిది రండు.

(అందరును ధర్మరాజుదగ్గరకు వచ్చినతర్వాత)

ధర్మ:—అయ్యా! మీ రెవరు?

(అని చిత్రరథునడుగుచూ దుర్యోధనుని కట్లు విప్పును)

చిత్ర:—దేవా! నేను చిత్రరథుఁడను గంధర్వుఁడను. దేవేంద్రుడు దుర్యోధనుని తీసికొనిరమ్మని నా కానతిచ్చెను. మీ రడ్డుకొనుట న్యాయము కాదని విన్నవించుటకై వచ్చితిని.

ధర్మ:—మా పెదతండ్రికొడుకున కాపద తటస్థించినప్పుడు మే మడ్డుపడకతప్పదు. కనుక దేవేంద్రునిదగ్గరికి బోయి నా మాటలుగా నిల్లనుము.

బిళహరి—ఏకతాళము

అయ్యాపిన్నయ్యాకు క్రమ్మతి నమసూ—ఓ॥ యయ్యా॥
ఎవ్వెడదలచినన య్యెడను సుమారున య్యెగ్గేమ వైరులేమి చేయుదు॥ర
న్యాయముదప్పక సంపదనుని నమ్మియుంటిమనియనుమా
మాయతనువు నిత్యము కాదింకో మాటనాశ్వతంబనుమా
తోయంబులు సుయోధనునికి కనుగోయిసి బుట్టనుయనుమా
వేయివిధంబులనితనివి మునిపే ఎకొంటినని యనుమూవినుమా॥అ॥
ధాత్రిలో నాతి యోగ్యవారి వారికిని దప్పబోదంటిననుమా
భూతలనాథునితప్పకాగు నా పూర్వకృతంబనియనుమా
నాతివలువలను విప్పినకోపము నాడేపడితిననుమా
యీతిడెన్నితప్పుల జేసిన మేమెంతమాత్రమును కోపపడగ రా॥ ద॥

చిత్ర:—చిత్తము. అటులనే చెప్పెద. (అని నిష్క్రమించును)

దుర్యో:—(దూరముగా నడిచివచ్చి) ఓరోరీ! పాండవు లెంత కుయుక్తిపన్నిరి! గంధర్వునిచేతిక్కినన్ను విడిపించినచో నేను వారికర్ధ రాజ్యము నిచ్చెదనని తలంచిరి. ఓ వెఱ్ఱిపాండవులారా!

గీ॥ కన్నవాడి నిజంపు మోసగాడు కర్ణుండు
మంత్రివలె యుక్తిగల మేనమామయుండ
కరము వేశ్యారుజొండితో గాలియుండ
మీకు రాజ్యమునిచ్చుట మిథ్యయుండు॥

(అని తనలో తా ననుకొని నిష్క్రమించును)

రంగము—చెరువుగట్టు

ధర్మ:—(ప్రవేశించి) మంచితీర్థమును గొనివచ్చెదమని యీ కొలనుదగ్గరకు వచ్చిన నా తమ్ములు కనుపించరేమి చెప్పుమా! ఎచ్చటి కేగియుందురు? ఏ రాక్షసస్త్రీవలనైన బడియుందురా! అట్టు జరిగి యుండదు. నా తమ్ముళ్లు పరస్త్రీ పరాఙ్ముఖులు. ఏదైన యుద్ధము

తటస్థించెనాయన్న దేవదత్తము దిశల మారుమ్రోగింపక మానదు. భీమసేనుని సింహనాదము వినిపింపక పోదు. ఏమిజరిగినదియు తెలియకున్నయది. అరణ్యమున కేను బయలుదేరివచ్చిననాడు నా తల్లి "నాయనా ధర్మరాజా! పసివాడగు సహదేవుడు పదిలము. అతనిని నా ప్రాణముకంటె నెక్కువగా జూచుకొనుచుండుము" అని చెప్పినది. అక్కటా! తల్లి లేనిపిల్ల లెందుబోయిరోకదా? సహదేవుడు క్షేమమా! అని యడిగిన జననికేమని చెప్పగలను? మేనల్లుడేడని యడిగిన శల్యున కేమిబదులు చెప్పను. ఓ నకులసహదేవులారా! మీ రెందుంటిరి? ఈ పాపాత్ముని పజ్జనుండరాదని పారిపోతిరా! ఈ జూదరిచే పిలువబడుటకు సిగ్గిల్లితిరా! తమ్ములారా! మీరు లేని నాకీ యిహసౌఖ్యము లెందుకు? ఈ బాణముచే నా పొట్ట చీల్చుకొనెద. (నిదానించి) ఆ! ఏమి నా యవివేకము. ఆత్మహత్య మహాపాతకముగదా! గంద

పాలనతృష్ణా!! నా తమ్ము లెందుండిరో నాకు కనబడరు. నోరెండి పోవుచున్నయది. నీరమును త్రాగెద. (ఆకసమునంక జూచి) ఏమను చున్నావు? ఈకొలనులో నుండిరనియా! సరే (అనిదిగబోవుచున్నాడు)

యము:—ధర్మరాజా! నే నడుగు ప్రశ్నలకు జవాబిచ్చి యీ కొలనులో దిగుము. లేనియెడల నీ తమ్ములవలె నీవును చెడెదవు.

ధర్మ:—అయ్యా! తమ రెవరు? ఎందుండిరి? నాకగపడుట లేదు.

యము:-గీ॥ నీకు గనిపింపనిపుడు తటాకమందు
దాగియుంటి నీటను దిగతగదుసుమ్ము
కొన్ని ప్రశ్నల నడిగెద సన్ను నేను
యుత్తరువు నిచ్చెదేని నిన్నుద్ధరింతు॥

ధర్మ:—మహాత్మా! నేను విద్వాంసుడను కాను. తెలిసి యున్నచో జెప్పెదను. సెలవిండు.

యము:— గీ॥ జగములను సృజియించిన సామియెవడు?

ధర్మ:—సకలలోకములను సృజించినవాడు దేవుడు.

యము:— గీ॥ దేవుడెట్టుల బుట్టెను తెలుపుమనఘ?

ధర్మ:—మహాత్మా! దేవునకు పుట్టుక లేదు.

యము:— గీ॥ జననమే లేని వాడెట్లు జగతినుండె?

ధర్మ:—నేలయందును, నీటియందును, నాకాశమునందును, ఇందు గలడందు లేడని సందేహము వలదు. సూదిమొన మోపుటకుగూడ సందు లేకుండ దేవుడున్నాడు.

యము:— గీ॥ కాంచగల్గుదురెవ్వారి కలుషమతులు?

ధర్మ:—కామ క్రోధ లోభ మోహ మద మాత్సర్యాదుల త్యజించి, సత్యము తారక నామమును జపించు సన్మార్గులు చూడగలరు. కాని తుచ్ఛుల కసాధ్యము.

యము:— గీ॥ నమ్మితెట్టుల కానరానట్టివాని?

ధర్మ:—కాయమునకు సోకుటవలన గాలియున్నదని నిశ్చయించుచున్నాముకదా! అట్లే జగంబునుజూచి సర్వేశ్వరుండుండెనని నమ్మవలెను.

యము:— గీ॥ ఈసుడెట్టుల సృజియించె నీజగమును?

ధర్మ:—పృథివ్యాపస్తేజోవాయురాకాశముల సమ్మేళన వలన సర్వేశ్వరుడు జగములను సృష్టించెను.

యము:— గీ॥ పంచభూతము లెటుల సృజింపబడియె?

ధర్మ:—నేత్రములయందు నీటిబిందువులుపుట్టినట్లు పరమాత్మయందు పంచభూతము లుదయించినవి.

యము:— గీ॥ జీవుడన నెవ్వడారయ దేవుడెవడు?

ధర్మ:—భాండములయందలి నీటిలో భానుబింబము కనిపించినట్లు దేహములయందు దేవుడగపడుచున్నాడు. కనుక జీవుడనగా దేవునియొక్క ప్రతిబింబము.

యము:—ధర్మజా! నీజ్ఞానమునకు సంతసించితిని. నీ నలుగురి తమ్ములలో నొక్కని గోరుకొనుము యొసంగెద.

ధర్మ:—అయ్యా! సహదేవుని దయచేయుము.

యము:—ఆ॥ శూలినెగురుకొన్న శూరుడగ్గునుండ
పిడుగువంటివాడు భీముడుండ
సవతితల్లికొడుకు సహదేవునడుగుట
తగదుమిగుల తప్పు ధర్మరాజ॥

ధర్మ:—స్వామీ! నాతల్లికి నేనుంటిని. నాపినతల్లికి సహదేవుడుండును. నేజెప్పినది ధర్మవిరుద్ధముకాదు.

యము:—ఔను. నినునను పరిశీలింపగలని యట్లంటిని. నేను గంధర్వుడనుకాను. కాలుడను. అజ్ఞాతవాస మొనరింపనున్న నిన్నరయవచ్చితిని. (అని భీమాదులతో యముడు బయటికివచ్చుచున్నాడు)

ధర్మ:—నాయనా! నమస్కారము. నాయదృష్టవశముననిన్ను గాంచగల్గితిని.

యము:—కుమారా! సద్గుణసంపన్నులగు సోదరులతోడను, భూసురలతోడను నరణ్యవాసముల వసించు టాశ్చర్యముకాదు. పూర్వుల చరిత్రలను జెప్పెద నాలకింపుము.

ఫీలు రా—ఆదితాళము

1 వినుమాపుత్రా నేతెల్పెద-పూర్వులచరితములను॥ వినుమ॥
యినకులమందుదయించి రాఘవుడు-వనముల పదునాల్గేండ్లు వసించెను॥ వినుమ॥

2 కనకపులేడిని బట్టదలచి శ్రీకాంతుడు దూరమరిగెను
దనుజేశుండగు దశాననుండా-తని సతినింగొని చనెను

జనకజ శోకమునొందుచు నాథుని-మనమున ప్రార్థింపగను
దనుజుల దశాననుద్రుంచి రాముడు-తన సతితోడ నయోధ్యకు
వచ్చెను॥ విను॥

3 నలుండనెడి రారాజు ద్యూతమును-నాడి పుష్కరునితోడ
కలరాజ్యంబంతయు నోడిచని యా-కానను సతితోగూడ
పలుబాములుబడి వెండియు నాతడు-ప్రభుడాయెను నోరేడ
కలుగునటులె నీకుగూడ సౌఖ్యము-కిరివేల్పుని స్మరియించుచు
నుండుము॥ విను॥

4 పురూరవుండను చక్రవర్తి యూ-ర్వశిని దైవవశమున
అరణ్యముల పాలాయెను యూనన-గాథల గుణగణము వినిన
గమనముతోలగును మనోవ్యథ మానకుమీ-న్నడిచే శ్రీకాంతుని-నీ
వరయధర్మదేవునగు నాసుతు-డవు(శ్రీ)కృష్ణుడు విష్ణుప్రియంశము॥వి॥
5 తొల్లి హరిశ్చంద్రుండను భూపతి-ప్రల్లదమాడక యుండె
అల్ల గాధినందనుని మాయచే-వల్లకాటిలో బండె-(శ్రీ)
వల్లభుడాతని సత్యము నారసి-సద్గలిపెసె విననాడి-మున
నల్లమిల్లి గ్రామి రెడ్డిపరమాని-నమ్మియున్న కడుసౌఖ్యము కలుగును॥వి॥

పుత్రులారా! మీరైదుగురును మారువేషములతో విరటనగరమున నొకవత్సరముండి యింద్రప్రస్థమున కేగుడు. నేబోయెద.

(అని నిష్క్రమించును)

ధర్మ:—అనుజులారా! విరటునింట నెవ్వ రేవృత్తిలో నుండెదరో నాకు తెలుపుడు.

భీము:—నేను వంటవాడనై కడుపునిండ భుజించుచు కాలము గడపెదను.

అర్జు:—నేను బృహన్నల యను పేరుపెట్టుకొని యుపాధ్యాయు నయ్యెదను.

నకు:—నేను తంత్రీపాలుడను నామము బెట్టుకొని గుఱ్ఱములకు విద్య గరపెద.

సహ:—నేను గోపాలుడనయ్యెద.

ధర్మ:—ద్రౌపదీ! నీవో?

ద్రౌప:—నాథా! నేను సైరంధ్రినామముతో సుధేష్ణాదేవి యంతఃపురమున వసించెదను.

అర్జు:—అగ్రజా! నీవో?

ధర్మ:—నేను కంకుభట్టనునామముబెట్టుకొని విరటుని ఆస్థానమున పండితుడుగా నుండెదను. మన బాణములను ఆ శమీవృక్షము పైని భద్రపరచి యొక్కొక్కరమే పోవుదమురండు.

(అందరు నిష్క్రమింతురు)

విరాటపర్వము

[విరటుడు కొలువుకూటమునందుండగా ధర్మరాజు ప్రవేశించుచున్నాడు]

(ద్విలాగు) జంగ్లా—అటతాళము

విర:-ఏదేశముయ్యా-మీనామధేయ-మేమందురయ్యా
మీమువంగిడ మెద్ది యిచటకు-మిగులశ్రమపడి వచ్చితెందుకు
వేదవేద్యుని గన్నయట్టుల-మోదమొదవెను మమ్ములనుగన॥ ఏదే॥

ధర్మ:-ధరణీశ నేను-పాండవాగ్రజుని-దరి శాస్త్రములను
తరముగా వచియించువాడను-దైవవశమున ధర్మజుడు వని
కరుగగా నేనిటకువచ్చితి-కంకుభట్టనియెదరు నన్ను॥ ధర॥

విర:-ఎచ్చోటవార-లిప్పుడున్నారో-గొరగించుధీర
తుచ్ఛులగు దుర్యోధనాదులు-ద్యూతమునగోడింపవారలు
మచ్ఛకంటితో కాననంబుల-మసలుచున్నారా మహాత్మా॥ ఏదే॥

కీ:-కాననమందు-పన్నెండుయేండ్లు-గడపియెయింకను
నేనువచ్చితి పాండుపుత్రుల-యానగొని యాధరణినాథులు
కాననో వీటనో పేటనో-కానిపింపకయుందురనఘా॥ ధర॥

విర:-అజ్ఞాతవాస-మెట్టుల గడచు-నయ్యో సర్వేశ
ప్రజ్ఞగల పాండవులెయిట్టుల-బాధనొందుచునుండగా నిల
నజ్ఞులగువారు కష్టంబుల-ననుభవించుట వింతయగునా॥ ఏదే॥

ధర్మ:-భూమిూశనన్ను-యొకవత్సరంబు-పోషించు నిన్ను
ప్రేమతో కొలువంగవచ్చితి-భూమిలో నాపాండుసూనులు
రామిరెడ్డివరదుని కృపచే-రాజ్యమేలెదరని దలంచితి॥ ధర్మ॥

విర.—భూసురోత్తమా! మీదర్శనంబుచే నాగృహంబు పావనంబయ్యె. నాయాస్థానంబున నుండుడు. కూర్చుండుడు.

(ధర్మజుడు కూర్చొనును)

భీము:—(ప్రవేశించి) రాజోత్తమా! నమస్కారము.

చ॥ కులమున కేను సూద్రుడను కుంతికుమారులమ్రోల నిత్యముల్
మెలగుచు రుచ్యభోజ్యముల మోదుగ వండుచునుండువాడ నా
బలుడగు వాయునందనుని ప్రాణసఖుండను దైవమాయచే
దొలగెను వారిసంపదలు దుఃఖము కల్గు దలంప భూవరా!

విర:—వంటశాలకు బోయి యుండుము.

భీము:—చిత్తము. (అని నిష్క్రమించును)

అర్జు:—(ప్రవేశించి) దేవా! వందనము.

ఉ॥ పారుడ నింద్రప్రస్థమను పట్టణమందు వసించువాడ నా
పేరు బృహన్నలంద్రు కను పేదరికంబు తటస్థమయ్యె నీ
యూరవసింతువత్సరము యోగిరముల్ దయచేయుమయ్య బం
గారము కోరబోను చిరకాలము నేనిటనుండ భూవరా!

విర:—ఇదివరలో మీరెవరికడనున్నారు?

అర్జు:—రాజేంద్రా!

సీ॥ ఇలలోనయదువంశతిలకుడౌ శ్రీకృష్ణభగవానుడెవ్వాని బాంధవుండు
బలునిజరాసంధు పట్టివధించిన శూరుండు యెవ్వాని సోదరుండు
దుష్టులశిక్షించి శిష్టులరక్షించు కాలుండుయెవ్వాని గన్నతండ్రి
మునులలోపలపేరుగనినపరాశరాత్మజుడు యెవ్వానిపితామహుండు

గీ॥ ఆయుధిష్ఠిర మహారాజు ఆ సుచరిత
డాధనంజయు సోదరుడా ఘనుండు
కాననమ్మున కేగిన కతన నేను
జేరితిని యీ పురమునకు ధారుణీశ!

విర:—మా అమ్మాయికి విద్య చెప్పుచుండుము. పొమ్ము.

(అర్జునుడు నిష్క్రమించును)

నకు:—(ప్రవేశించి) రాజుగారూ! దండాలండి. కూడులేక మీ కొలువుకొచ్చేనండి. ఇదివరలో ధర్మరాజుగారి గుఱ్ఱాలు కాచేవాడినండి.

విర:—ఇప్పుడు మాగుఱ్ఱములను కాయుము. గుఱ్ఱముల శాలకిప్పుడే పొమ్ము.

నకు:—చిత్తము చిత్తము. (నిష్క్రమించును)

సహ:—(ప్రవేశించి) రాజుగారండీ! దండాలండి. ధర్మరాజుగారి గోవుల కాయువాడనండి. ఆయన అరణ్యాలపాలైనందున యిక్కడకు చక్కావచ్చినానండి. పశువైద్యం బాగాచేస్తానండి.

విర:—అటులయిన మా గోవులమందకు పోయి జాగ్రత్తగా చూచుచుండుము.

సహ:—చిత్తము చిత్తము. (అని నిష్క్రమించును)

విర:—(ద్రౌపదిం జూచి) అమ్మా! నీదేయూరు?

ద్రౌప:—బాబూ! నేను గంధర్వస్త్రీని. నాపేరు సైరంధ్రి.

విర:—నీవేమిపని చేయగలవు?

ద్రౌప:—ఆ॥ జడలు వేయగలను చక్కగా సతులకు
పూలుముడువగలను ముద్దులొలుక
కథలు చెప్పుచుందు కాంతలందరకిని
పొరుగుయింటి కేను పోవనొల్ల॥

విర:—సుధేష్ణాదేవి యంతఃపురమున కేగుము.

ద్రౌప:—చిత్తము. అట్లెపోయెదను. (అని నిష్క్రమించును)

విర:—కంకుభట్టా! మనమింక సభ చాలింతము. రండు పోవుదము. (అందరు నిష్క్రమింతురు)

[ప్రవేశము:—సింహబలుడు, ద్రౌపది]

సింహ:—వహ్వా! వహ్వా! ఈసుందరి యందమును వర్ణించుటకు చతుర్ముఖుడైనను జాలడు,

కేదారగౌళ—ఆదితాళము

అందమైనది యెందునలేదు యిటువంటికాంత॥ అంద॥
కుందనమునకెనయైనశరీరము-చందురుండనగనొప్పుమోగము భువి
యందు దీనిబోలు పూవుబోడిసి-నరయలేను చందనపుగంధి॥ అం॥
పిడికిటనిమిడెడు నడుమురాయంచ-నడక కాంత కన్నులుతొగరేకులు
జడదారికినైన దీనిజూచిన-చలనమగు మనముచాన చాల॥ అంద॥
రంభయొయూర్వశియో మేనకయో-రాబోలునుస్వర్గమునుండియరటి
కంభములనుబోలుయూరువులునా-కంటికెంతొయింపుతోచెకదు॥అం॥
వేయిరూకలైనను నర్పించెద-వెలదితోడ సఖ్యమ్ము నొనర్చెద
హాయిగా సుఖించెద నావీటికి-తోయజాక్షితోగలిసి చనెద॥ నంద॥

(సాంగు) బ్యాగు—చాపుతాళము

సిం:-సుమశరునకు జంకి-యో-సుదతీ కోరితిని నిన్ను-సమయము రతి
కేళికిపురావె-నన్ను-గూడకుండ మరలివెళ్ళలేవె-నా-మనవిని చెల్లించి
వెడలిపోవె-వస్త్రములనిచ్చెదను ధరించుకోవె-నా-వనిత పీవె

యంటివి-నీ-వరుడ నేనె యంటి-మనమున నను మానమేల మనకు నలువ చెలిమిగూర్చె॥ సుమ॥

ద్రౌప:-ప్రాణము దీయింతుర-నా-పతులతోడ జెప్పి నీవు-కానిమాట లాడబోకుమూఢ-నీ-చాన నుండ పోయునింక రేడ-చాల-హీనుడ వనితో చెరాచవాడ-నన్ను-బానిసగా దలచితివాయిాడ-నీ-పూనిన కార్యమ్ము-నీపుట్టిముంచు నమ్ము-మానహాని చేయబోకు మర్యాదకు లోటునీకు॥ ప్రాణ॥

సిం:—నా కంటబడి యెంకుబోగలవు? నా కోరిక చెల్లింప కుండ నిన్ను పోనీయను. నా కడ్డుచెప్పువా డెవడును లేడు. బెట్టుసరి చేయక రమ్ము. (అని పట్టుకొనబోవుచున్నాడు)

ద్రౌప:—కృష్ణా! రక్షింపుము. కృష్ణా! కృష్ణా! కృష్ణా! (అనుచు పరుగెత్తును)

సిం:—నేనుమాత్రము పరుగెత్తలేనా! నిలు నిలు.

[ప్రవేశము:—విరటుడు, కంకుభట్టు]

విర:—కంకుభట్టుగారూ, చిరకాలమునుండి నాకు కొన్ని సందేహము లున్నవి. వానిం దీర్చెదరా?

కంకు:—చిత్తము. సెలవిండు.

నీలాంబరి—తిశ్రజాతి

విర:—జీవుడేరూపమున నుండునో-చెప్పుమయ్యా భూసురా
కం:—జీవుడుండును గాలివలెనని-నీవెరుంగుము భూవరా
విర:—కాయమున నివసింపనేమి-కారణంబో భూసురా
కం:—మాయనాటక మాడునది క-ర్మానుభవమునకు భూసురా
విర:—దైవమగు జీవునకుమూఢ-త్వ మెటు లలవడె భూవరా
కం:—పాపమునిపై నిగురుకప్పిని-పగిది నెరుగుముభూవరా
విర:—తానె దేవుడనంచు జీవుడు-తలపడేలను భూసురా

కం:—బ్రహ్మానిలోపలి యగ్ని బ్రహ్మానిని-మాడ్చుగలదా భూవరా
కర:—నరుడు తననిజస్థితిని నంతను-యెరుగు టెట్టులభూసురా
విం:—గురుని కరుణారసము చేతను-తారమునిజస్థితి భూవరా

సీసపద్యము

విర:—జీవుండు దుఃఖంబు జెంద కారణమేమి?
కం:—కాయమ్ముఁ జేరుటే కారణంబు
విర:—మేనిలోనుంటచే మిగులదుఃఖమదేల
కం:—అగ్నిపై సమ్మెట లమరినటుల
విర:—అజ్ఞాన మేరీతి నంతంబునొందును
కం:—గురుకటాక్షమ్ముచే నరుగునిజము
విర:—సాధువ్రమేలాగు సంచరించుచునుండు
కం:—మంటి కుమ్మరపుర్వ నంటనట్లు

గీతము

విర:—కాయమువిడచి జీవు డెక్కడనుయుండు
కం:—సూక్ష్మదేహములోపల జొచ్చియుండు
విర:—సూక్ష్మదేహమునుండి యెచ్చోటి కేగు
కం:—యోషధసహాయమున మేనినుండుమరల॥

విర:—మహాత్మా! నీవలన నా సందేహములన్నియు దీరినవి నీవే నా గురుడవు.

(అప్పుడు ద్రౌపదిని సింహబలుడు తరుముచుండ నామె విరటు నాస్థానములో బడును)

ద్రౌప:-ఆ॥ సాహసించె నతడు చండాలపనికి, మా
టాడవేల నో విరాటరాజ
సకలశాస్త్రములను చదివియుండిన నీవె
జంకుచుంటివేమి కంకుభట్ట!



(డైలాగు) శుద్ధబంగాళా—ఆదితాళము

విర:-ఇదేమిసింహబలా-యీ-సుదతినిటులగష్టపెట్టుచుంటివి॥ ఇదే॥
సదాపరసతినిపురుషుడు మనమున-జననిరీతిగాదలపవలెగ్దా॥ఇదే॥
కోపపడిన నే జెప్పజాలనిది-కూడనిపని-నా మనవినివినుమా
భూపాలురమగుమన కెఱుట్టిదు-ర్బుద్ధులుపుట్టినమాన్పువారెవరు॥ఇ॥

సిం:-విరాటభూపాలా-యీ-వెలది పొందుగోరె నాదుడెందము॥ విరా॥
సరోజాక్షీననుగూడక యుండిన-జచ్చెద చెచ్చెరనిశ్చయముగనో॥ వి॥
అక్కగారిసౌధంబున దీనిని-నారసి యెన్నోవిధంబుల వేడితి
చిక్కకుంటచే వెంబడించితిని-సిగ్గునెరుంగనివాడగాన యా॥ వి॥

విర:-భల్లూకపుపట్టుపట్టినాడవు-ఝల్లుమనుచున్నది నాహృదయము
యిల్లాలినిజెరపట్టినమెచ్చరు-నల్లమిల్లి రామిరెడ్డివరదుడు॥ ఇదే॥

ద్రౌప:—కృష్ణా! ఈ దీనురాలి మొర లాలించి బ్రోవుము.

ఫీల్వా:—తిశ్రజాతి

నందనందనా చెల్లెలి-నాదరింపవా దయతో॥ నంద॥
ఎందుడాగియుంటివో నే-నేలాగున తాళుదురా॥ నంద॥
వీడు విడచిపోవునరకు-నీకునన్ను వీడబోదు
నేడు నాథుడారకుండె-చేడెను నే నేమిచేతు॥ నంద॥
గట్టిపట్టు పట్టె దిట్ట-నెట్టుల చెండాడెదవో
పట్టపగలె నన్నుబట్టి-బలిమిచేయనెంచుచుండె॥ నంద॥
యీ జగంబులోననాకు-నీవుదక్క దిక్కు లేదు
రాజులు భయమొందిరి యన్-రామిరెడ్డివరదరార॥ నంద॥

(అందరును నిష్క్రమించుచున్నారు)

[ప్రవేశము భీముడు, ద్రౌపది]

ద్రౌప:—నాథా! పాపాత్ముడగు సింహబలుడు బాధించుచుండ జూచి యూరకుండుట మీకు న్యాయమా?

చ॥ ఘనులగుపాండురాట్సుతులు కాంతులునాకని యెల్ల కాలమున్
మనమున గర్వమొందితిని మానిని నన్నుడు హింసపెట్టగా
కనులతో జూచి యూరకొను కాంతులటంచు దలంచనైతి నీ
తనువుత్యజింతు నెందులకు ధాత్రినినిల్చుట ప్రాణనాయకా!

భీము:—కాంతామణీ! ఈ భీమసేనుని బొందిలో ప్రాణముండగా నీకు భయములేదు. అజ్ఞాతవాసమునకు భంగమువచ్చునని యూరకుంటిని.

జంఝూటి—త్రిశ్రజాతి

చింతనొందవలదు ద్రౌపది-మనమున నెప్పుడు॥ చింత॥
చింతవిడచి మనల నేలు-శ్రీహరిని భజించు మబల
అంతకు చెంతకుబంపెద-నతత్వరలో సింహబలుని॥ చింత॥
కాంతా పరసతిని తల్లిగా మదినిదలంచు-భూ
కాంతుని శ్రీకాంతుడు కడు గారవముగ బెంచు-ర
వ్వంతయు యోచింపక పర-వనితమీద వాంఛగొన్న
సుంతయు దయజూపడు భగ-వంతుడు రతసపుదొంతీ॥ చింత॥
సమ్మతించితినుము వాని-సంగడికిపేగి-కు
తమ్ముని వధియింతునమ్ము-రామిరెడ్డివరదుసాక్షి॥ చింత॥

నేను స్త్రీవేషమును ధరించి యా కామాంధుని గడతేర్చెదను. నీవీ పనిమాత్రము చేయవలెను.

ద్రౌప:—అటులనే చెప్పివచ్చెద.

అఠుగుకీర్తన

భయమించుకయులేక-పడతి వేషముదాల్చి
పయనమయ్యెను భీముడు-కీచకుదరికి॥ భయ॥
పగటివేళను వార్త-బంపించెగాబట్టి
సగమురాతిరి వేళను-భీముడు వెడలె॥ భయ॥

గరితయనుచు నెంచి-కరువలిసుతుని తా
నురుని కేళికి బిల్చెను-కీచకుడపుడు॥ భయ॥

[ప్రవేశము భీముడు, సింహబలుడు]

(జ్ఞైలాగు) కల్యాణి—ఆదితాళము

సిం:--చోరా నీదేయూరురా-వార-నారివలె వచ్చినేడు నన్ను దాకినాడ
వేమి॥ చోరా॥

వ॥ నిజము చెప్పకున్న నిలువున దెగనఱకెదను.
వీరులందరు నాకు-వెరచుచుందురు నీకు
నారియేమగునో నీ-పేరెవ్వరో చెప్పు॥ చోరా॥

భీము:-పాపాత్మా నేభీముడన్-నీ-ప్రాణముల్ దీయంగ వయనమైనేవస్తి॥

వ॥ పరదారాభిలాషివగు నీ పాలిటి కాలుడను. చేతనైన గాచికొమ్ము
ద్రౌపదితో బొంద-దలచినాడవు కాన
నీపాలికాలునై-నే తెంచితిబిరాన॥ పాపా॥

సిం:--వంట జేసెడివాడవు-నా-కంటబడితివి నిన్ను కాటికిబంపెద॥ వం॥

వ॥ ఛీఛీ దురాత్మా! కూడులేక మా కొలువులో నుంటివి.
వెంటలనూఘ్న నీ-పెండ్లాము నాకేల
తుంటరీ నీ వరయ-వంటెంటికుక్కవురా॥ చోరా॥

భీము:-డొక్కచించెద చూడరా-శిరము
ముక్కలు చేసెద-మూర్ఖూడ ప్రేలకుము॥ డొక్క॥

వ॥ విరాటరాజు సభలో గర్జించుటకాదు. యుద్ధమిది.
బక్కవిరటునిగాను-భయ మొగుటకు నేను
కక్కెదవు రక్తంబు-కాల్వలైపారంగ॥ పాపా॥

(సింహబలుని జంపి భీముడు నిష్క్రమించును)

[ప్రవేశము:—గొల్లలు]

1వ గొల్ల:—ఏసే! అయ్యో! గిత్తా! ఎంతదలకించినా నిలబడవేం. పాలన్నీ సీకిదిలేసి నీలుకలిపి రాజుగారికిత్తుంటే తాగి సెలగాటా లాడ్తున్నావా! ఉండు! రేపు సుబ్బరంగా పితుక్కుని యింటికట్టుకుపోతాను. అక్కడతో నీపనౌద్ది.

2వ గొల్ల:—ఒరే! ఇన్నాలోర్సకీయేటుడూల్లన్నీ చానాబాగున్నయ్‌రా. నేనుకవెరిగేకా యిలాగెప్పుడూలేవురా!

3వ గొల్ల:—(ప్రవేశించి) ఒరే మనదచ్చణవేపి అవుల్నియెవరో పగోల్లు తోలుకుపోతున్నారట. రాజుగారు యిద్దాని కెల్లారంట. మనం జాగర్తగా వుండాలి.

1వ గొల్ల:—పోతే ఆయనపోతాడు. లేకపోతే యీాయనపోతాడు. మద్దిని మనకు గంఠవేంట్రా?

3వ గొల్ల:—అలాగనకురా తప్పు. ఆయనుప్పూ పప్పూతింటా ఆమాత్రం ఇసోసం వుండొద్దటరా?

1వ గొల్ల:—ఉప్పు సముద్రంలోది. పప్పు మన బుడంచేలో పండింది. ఆయనెట్టిం దెలాగైందిరా!

3వ గొల్ల:—ఆయనిదగ్గిర బోల్డుజీతం పుచ్చుకొంటా అబద్దాలు కూడానా?

1వ గొల్ల:—ఓసి నువ్వు మానిజంగా మొల్తున్నావేటి? జాంపొద్దుండగా గల్లేసెల్తావు. మర్నాడు మద్దినివయ్యేకా యిప్పుతావు. ఆ యిప్పడమైనా సరిగ్గా యిప్పుతావా! నెలకు మూడుసు ట్లత్తోరింటికెల్తావు. మల్లీ వచ్చిందాకా ఆటిగడ్డయ్యేతింటం.

3వ గొల్ల:—గడ్డితిన కేవితింటయ్. కూడుగిని తింటయ్యేటి?

• 1వ గొల్ల—అంతే మాటకు మూడద్దాల్లుసేత్తావు. అంతకంటె యేవీసేతగాడు.

2వ గొల్ల:—ఒరే కొంపమునిగిందిరా! ఇందాక నువ్వన్నావోల్లుకావోసు పైల్ని తోలుకెల్తున్నారు.

3వ గొల్ల:—ఔరా! ఆళ్లేలాగున్నారు. రాపకల్లుచ్చుకొని ఒక్కొక్కణ్ణే బుర్రలు పగలేద్దాం. రండి.

1వ గొల్ల:—ఎత్తే మీరెల్లండి. నేనురాను.

2వ గొల్ల:—నువ్వెందుకు రావురా?

1వ గొల్ల:—నాకునిరుసుగందామాసకే కాదంట్రా పెళ్లయింది! ఏడాదికే దానిగొంతు కొయ్యమంటావా? అదెప్పుడూ నానోటిమీద నడుత్తీది. కోపమొచ్చినప్పుడు తిడద్దికాని అంతలోనే మర్సిపోద్ది. అలాటిదాన్ని దగాసేత్తే కూడుదొరకదు.

2వ గొల్ల:—అయితే నీను తగ్గట్టుగుతాను. సచ్చేకా కూడు దొరక్కపోటవేటి?

1వ గొల్ల:—ఎర్రిగొల్లోడి కేలాగైనా మాటతేడావత్తుంటది. ఆలాటి టాంపులన్నీ అడిగితే యెవరు చెప్పగలరు?

3వ గొల్ల:—ఆకరుమాట నువ్వొత్తావా! రావా?

1వ గొల్ల:—ఇంటికెల్లాలోచించుకొనొత్తాను. నడండిముందు.

2వ గొల్ల:—చావుకిన్నిచావుల్లేవు. మనిద్దరం యెల్దాంరారా!

3వ గొల్ల:—నడరా! ఈ యిపోస/మాల్నోడితోటేటి!

(కౌరవసైన్యమును చూచి)

2వ గొల్ల:—ఓరిబా బెంతమందున్నార్రా! ఈళ్ళముద్దినిసి కోసినా రాల్దురా! ఈ జనంలో మన మెవర్నికొట్టగలం? ఆ ముసలితాత తన్నేడంటే సచ్చిపోయిని సింవభొల్దుగారంటోడు కియ్యమనకుండా చత్తాడు. మనవనగా లెక్కా? చల్లగా జార్దాంనడు.

3వ గొల్ల:—(నడుచుచు) ఒల్లంతా ఒణుకుతుంది. సుర్గ్గా నడుద్దామంటే కాల్లావడంలేదు. ఎనకాల్నుంచెవడైనా వత్తాడేమో అని బయ్యమేత్తుంది.

1వ గొల్ల:—ఓరే! నేనొత్తున్నాను. ఎనక్కరాకండి. అయినావుల్ని ఆళ్లెదాన్నికొట్టి రాజుగారి కేంసెప్పం?

2వ గొల్ల:—ఎవరెల్లినా యేమీ లాబం లేదు.

క॥ మొర్రో మొర్రో యంటూ కుర్రాడికి అత్తవారు కొనిపెట్టిన మూ
కర్రావు నిదలనుంటే సర్రున లేచేరు త్రాసుచందమున సఖా!

3వ గొల్ల:—ఒరే! నీకంటే నన్నే ముందుకొట్టేసు.

క॥ అన్నా గోవులుచ నెనని తిన్నగ నుల్లించబోతె తీవ్రశరంబున్
వెన్నున గట్టిగవై చెను తన్నేడాపిదప నిన్ను తస్సాగొయ్యా॥

1వ గొల్ల:—ఎంతాసేపేస్చినా గేమిూలాభం లేదు. రాజుగారితో చెపుదాం. రండి.

నాదనామక్రియ—ఏకతాళము

రండీ యాదవులార-రాజుతో చెపుదాము॥రం॥ మొండిసిపాయీల-గుండెల్ చీరిందాము॥ రం॥ ఆలమందతోలుకెల్ల-ఆడితాతగారిసొమ్మ పాలికాపులంతరండి-ప్రభువుతోటి సెప్పదాము॥రం॥ బేగిబేగేరండి-జాగేమి చేయకండి నూగుమిాసందువ్వి-నూకా నాతో రార॥ రండీ॥ తరిమితరిమి కొట్టారు-తల్లీసికాగొయ్య పిరికి పడ్డాకొలది-బెదిరించుతుంటారు॥ రండీ॥ (నిష్క్రమింతురు)

[ప్రవేశము:—ఉత్తరుడు, గొల్లలు, సుధేష్ణ]

1వ గొల్ల:—యువరాజుగారూ! దండాలండి.

బేహాగ్—ఏకతాళము

ఆలమందపగతురాక్రమించిరి-మిా-రాలమందువాలనోడించుడీ-నేడు॥ఆ॥

1 చాలగోలచేసినారువారలు-మిగుల-బేలపోవ చేసిరి యాశూరులు-వాసు-కాలుని జయించునట్టి వీరులు-మమ్ము-రాలనువ్వి తరిమిరి పదిబారలు-నేడు॥ ఆల॥

2 కౌరవవీరులము యని వచ్చించిరి-గొల్ల-వారలనందరను జడిపించిరి-జోడు-పారులు వారలతో నరుగుదెంచిరి-మిాతో-పోరుసల్పుటకు నుద్దేశించిరి-నేడు॥ ఆల॥

3 అరుగుదెంచిరంట రెండుదిశలకు-మన-విరటరాజుగారు దక్షిణమునకు-చనిరి-దురము సల్పుకొఱకు యుత్తరమునకు-వచ్చు-దొర యొకడును గానరాడు వెరువకు-నేడు॥ ఆల॥

4 ప్రేమతోడ నాల గాయుచుంటిమి-మంచి-నాముదెచ్చి లేగల కిడు
చుంటిమి-సామి-మేము వానితోడ చావనుంటిమి-మీరు-సాము
జేసిరేని లేదు ఓటమి-నేడు॥ ఆల॥
5 రామిరెడ్డివరదుడె మనదిక్కు-యుద్ధ-భూమికేగిరేని మాటదక్కు-
అబ్బ-ఏమి చెప్పమయ్య వారి నిక్కు-తమలో-తామె వాదమాడి
పడిరిచిక్కు-నేడు॥ ఆల॥

2వ గొల్ల:—ఒరే! అక్కడ ఆలికేడ్చేడు. ఇక్క డావులు కేడుత్తున్నాడు. ఆలోచనం టలలాగుండాలి, మనంకూడా ఒక మొర్రెడదాంరా. (ఉత్తరునితో)

జంఝూటి—ఏకతాళము

1 దండాలుదండాలు మహారాజుగారు-యింక-వృండాదీపట్ణంబు
మహారాజుగారు॥ దం॥
2 కొండంతసైన్యంబు మహారాజుగారు-మన-గోవ్రుల్ని చుట్టారె మ॥దం॥
3 కయ్యానికొత్తిమనిమహారాజుగారు-మీకుకబురుచేయమన్నారు॥మ॥
4 నెత్తిమీదచూడండిమహారాజుగారు-వం-కత్తినాల్లబాబయ్య॥మ॥దం॥
5 గొల్లబాయిల్లంతా మహారాజుగారు-మా-గోలెత్తిపోయేరు మ॥దం॥

ఉత్త:—(కోపముతో) గోపాలురలారా! భయమొందకుడు. కౌరవులు మదించి, ఎదుటివారి బలమెంతయో తమ బలమెంతయో గుర్తెరుగకుండనున్నారు.

కాంభోజి—త్రిశజాతి

బవరమునకుబోవనుంటి-భయమొందకుడీ॥ బవ॥
దివిజులనైనన్నుద్రుంచెద విశలనువణకించెదనిక॥ బవ॥
గాంగేయాదులకైనను-కన్నులుకనపడవేటికొ
లొంగదీసెదన్నుద్రోణుని-భంగపరచెదనుకర్ణుని॥ బవ॥
ధరణిని నా పరాక్రమము-నెరుగ రా చెనటులెన్నడు
శరములనిటుదెండు-రథమును గొనిరండువేగ॥ బవ॥
నల్లమిల్లి రామిరెడ్డి-నాదరించు శ్రీకృష్ణుడు
వల్లగాడటంచునన్ను-వారించినగానివిడువ॥ బవ॥

ఓరీ! సేవకా! సారథి నొకని తీసికొనిరమ్ము. తల్లీ సుధేష్ణా!

సీ॥ బక్కజరాసంధు నుక్కడంచుటయును పాంచాలి వలువలు వలచుటయును
వైరి పాండవులను వెడలగొట్టుటయును మాయపాచికలను వేయుటయును
పందలనదలించి పన్నుగొనుటయును వాయుసూనుని నీట ద్రోయుటయును
సూటిగా వలలొగ్గి వేటనాడుటయును పాడుయూహములను పన్నుటయును
గీ॥ నని తలచినారు కౌరవులనియనంగ
సత్తువకు సాటిలేని యీ యుత్తరుండు
కుత్తుకల గత్తిరించును గోసమూహ
ములను రక్షించునని మది దలపరైరి॥

సేవ:—(ప్రవేశించి) దేవా! యూరిలో నొకరును సారథ్యము చేయగలవారు లేరు.

ఉత్త:—అన్నా! ఎంతవింత. తురగముల నరదమునకుగట్ట గల మగవాడున్న యెడల కౌరవుల నందరిని మన గోవులమందకు బలి యివ్వగలను. నేడు పూర్తిగా నాచేతి ఖడ్గమునకు పని కలిగినదికదా! అని మేరలేని యానందమును నొందుచుంటిని. కాని సారథి దొరుకలేదు. తల్లీ! నాకేమియు దోచకున్నది.

సుధే:—కుమారా! మన యుత్తరకు చదువు చెప్పుచున్న బృహన్నల యప్పుడప్పు డర్జునునికి సారథ్యము చేసెడివాడట; మన ఉత్తరయు సైరంధ్రియు నాతని దోడ్కొనిపోవుట మంచిదని చెప్పినారు.

ఉత్త:—సరి సరి! ఆడగడ్డము పేడమొగమును గల యాతడా నాకు సారథ్యమొనరించువాడు. ఒకవేళ అర్జునునకు సారథ్యము చేసియున్నను నాకు సారథ్యము చేయగలడా! సింహమునకును చిట్టెలుకకును నెంత భేదమున్నదో నాకును నర్జునునకును నంత భేదమున్నది. ఒక్క యర్జునుడొక లెక్కలోనివాడు కాడు.

సుధే:—కుమారా! ఏపుట్టయం దేపామున్నదో, యెవనియందేమి మహాత్మ్యమున్నదో యెవరు చెప్పగలరు? అదియుచుంగాక ప్రస్తుతము పని జరుపుటకు బృహన్నల దప్ప యెవరును లేరు.

ఉత్త:—సేవకా! బృహన్నలను దీసికొనిరమ్ము.

సేవ:—చిత్రము చిత్రము. (అని విస్మయించును)

ఉత్త:—తల్లీ! ఏ చేతగానివాడో రొకడు సారధ్యముచేయుట కున్నాడని విని సంతసించుచున్నాను.

ఉ॥ కొండలు పిండిజేసెదను కోటలు కోటలు నేటగల్పెదన్
తొండముబట్టి యేనుగుల ద్రొక్కెద రక్తము గ్రక్కచావగన్
కండలుచీల్చిచంపెదను కౌరవనాథుని ద్రోణకర్ణులన్
ఉండక్ర మేవ ప్రాణములు మొక్కనికైనను నిశ్చయంబుగాన్

బృహ:—యువరాజా! నన్నెందుకు రప్పించిరి?

ఉత్త:—ఏమైన సారధ్యము చేయగలవేమో యని.

బృహ:—మీ సెలవైన కొంచెము చేయగలను. అప్పుడప్పుడర్జునునకు సారథ్యము చేసెడివాడను. ఆలస్యమెందుకు రధమును తెచ్చియేయుంచిరికదా! లెండు.

ఉత్త:—వెర్రిబాపడా యుద్ధమనిన విందుగా దలచుచున్నావు కాబోలు.

సీ॥ రాజులనెదిరించి రణముచేయుటగాని విప్రవర్యులతోడి విందుగాదు
వాడిశరములతో వాదమాడుటగానిఅచ్యుతాగోవిందయనుటకాదు
బలమునుజూపించిగెలుపునొందుటగానితలపగాశాస్త్రవాదంబుకాదు
రధముపైనిలుచుండిరణముచేయుటకాని సుదతులకెరిగించుచదువుకాదు
గీ॥ కులుకుచుంటివి పార్థుతో మెలగితంచు
బాణముల చవిజూచిన భయపడెదవు
వీరులనుజూచి ప్రాణముల్ విడిచెదేమొ
బవరమన భోజనముగాదు బాపనయ్య॥

బృహ:—ఇప్పుడు నేను చెప్పిన నేమిసార్థకము. ముందు నీవే చూడగలవు.

ఉత్త:—తల్లీ! నన్నాశీర్వదించి పంపుము.

సుధే:—నాయనా! నీకు జయమగుగాక.

(ఉత్తరార్జునులు రధము నెక్కిపోవుచున్నారు)

ఉత్త:—(తనలో) అయ్యో! దైవమా! ఇంటిలో నాడువారల యెదుట సొరకాయకోతలనుకోస మహావీరునివలె బయలుదేరి వచ్చినాను. ఈ శూరులు నన్ను సహస్రఖండములుగా జీల్చివైచెదరు. కాని బ్రతుకనివ్వరు. (వణకుచున్నాడు)

బృహ:—ఉత్తరా! కౌరవసైన్యమును సమీపించితిమి.

ఉత్త:—మనము యిల్లువిడిచి బయలుదేరినవేళ మంచిదికాదు. రథమును వెనుకకు బోనిమ్ము.

బృహ:—ముందునకు బోవుటే గాని వెనుకకు పారిపోవుట పౌరుషవంతుల పనికాదు. నీవు మహావీరుడవు. రెండు ఘడియలలో గోవులను మరలించుకొని రాగలవు. వెనుక కెంతమాత్రము పోవద్దు.

ఉత్త:—వెర్రిబృహన్నలా! నేలయీనినట్లున్న వారిని మనము కాదుగదా, మనలను బుట్టించిన బ్రహ్మకూడ జయించలేడు.

బృహ:—ఎంతసైన్యమున్నను బ్రహ్మదేవుడు జయింపగలడు. నీవంటి బడాయి బాలునిముందు సూత్రమాత్రుడుకాదుగదా అతని భార్య సరస్వతిసైతము పెదవి గదల్పజాలదు.

కల్యాణి—త్రిశజాతి

ఉత్త:—మనతరంబుకాదు-యీ-మహావీరులను గెలువగ॥ మన॥
చనియెదవీటికి వేగమె-చచ్చెదనిచ్చోటనున్న॥ మన॥

బృహ:--దురమొనర్ప లేవ-నీ-చౌరవపీడినావ
పరిహాసించెదరు పడతులు-ప్రజ్ఞలు చెప్పితివిముందు॥ దుర॥

ఉత్త:—ప్రాణముండెనేని-యే-బలుసుకూరనుదినో
బాణములకు మొక్కి-యెందో-బ్రతికెదపోనిమ్ము నన్ను॥ మన॥

బృహ:--పారిపోవవలదు-భయ-పడుట నీకుతగదు
పోరెద శత్రువులతోడ-సారథ్యముచేయుమయ్యా॥ దుర॥

ఉత్త:—తల్లికి మొక్కెడను-నే-తరలిపోదునికను
చెల్లెలు ననుగాంచనిచో-తల్లడిల్లుచుండునెపుడు॥ మన॥

నీవు రామన్న నేనేపోయెదను. (రథముదిగి పారిపోవుచున్నాడు)

బృహ:—(వెంబడించి పట్టుకొని) ఉత్తరా! తనువు యస్థిరము, ధనము యస్థిరము, దారాసుతాదు లస్థిరము. కాని సంపాదించిన కీర్తిమాత్రము సూర్యచంద్రాదు లున్నంతవర కుండును. జన్మమెత్తిన ప్రతిజీవికిని చావు తప్పదు. పారిపోయివచ్చిన నిన్ను పడతులు గౌరవింతురా? రాచబిడ్డకుండవలసిన లక్షణ మిదియా? సారధ్యమైనను చేయలేవా?

ఉత్త:—నేను సారధ్యము జేసిన నీవుమాత్రము జయింపగలవా?

బృహ:—పేడి యేమిచేయగలడని దలచుచుంటివికాబోలు. నేను పేడిడనుకాను పార్థుడను.

ఉత్త:—నమ్మజాల నమ్మజాల. నీవు అర్జునుడవైనచో నీకుగల పదినామములను చెప్పుము.

బృహ:—అర్జునుడు, ఫల్గునుడు, పార్థుడు, కిరీటి, శ్వేతవాహనుడు, భీభత్సుడు, విజయుడు, జిష్ణువు, సవ్యసాచి, ధనంజయుడు యీ మొదలగు పేర్లు నాకు కలవు.

ఉత్త:—మహాత్మా! నమస్కారము. ఈసారి నమ్మితిని.

అర్జు:—ఆ శమీవృక్షముమీద మేము దాచిన బాణము లున్నవి. వానిని దీసికొనివత్తము రమ్ము.

(యిరువురును నిష్క్రమింతురు)

(అర్జునుడు దూరమునుండి దేవదత్తము నూదుచున్నాడు)

[కౌరవులు ప్రవేశించి]

దుర్యో:—ఆచార్యా! ఆ ధ్వని యెవరిదైయుండును.

ద్రోణు:—అర్జునుని దేవదత్తమే అంతధ్వనికలది. ఆ వచ్చువా డర్జునుడే.

దుర్యో:—అర్జునుడేయైన మరల పన్నెండేండ్లరణ్యావాసమును నొక్క సంవత్సర మజ్ఞాతవాసమును చేయవలసియుండును.

అశ్వ:—అజ్ఞాతవాసగడువు ముగిసియేయుండును.

కర్ణు:—లేదు. ఇంకను మూడుదినములు గడువున్నది.

దుర్యో:—ఈ విషయమును తాతగారు నిర్ణయించవలెను.

భీష్మ:—మూడు దినముల క్రిందటనే యజ్ఞాతవాస గడువు ముగిసినది.

ద్రోణు:—ఔనౌను. అది యదార్థమే.

(అర్జునుడు మరల దేవదత్తము నూదుచున్నాడు)

ద్రోణు:—గాంగేయా! కవ్వడి వచ్చుచున్నాడు.

నాదనామక్రియ—చతురశ్ర

కదనభూమికి-యేతెంచుచున్నాడు కర్రి॥ కద॥

1 పదమూడుయేండ్లాయెనింక-పౌరుషంబుజూపదలచి॥ కద॥

2 కౌరవులకుపోరుబులుపుదీర్చును-నౌర తెలియురాధేయుధైర్యము॥

3 పందలు వందనమనినగొట్టకు ప-సందుగవీరులద్రుంచు కోలకోల వందతలలనైనను ఖండించును-నందనందనుని మదిగాదలచి॥ కద॥

4 వీనుగు సింహబలుంపుచచ్చెగద-విరాటుడొకలెక్క-కాదటంచును క్రూరుండుకౌరవేంద్రుడుపొంగెను-కూలదీయునాధనంజయుడు॥క॥

5 న్యాయము నెడబాయకుండువానికి-నల్లమిల్లి రామిరెడ్డినేలెడి తోయజాక్షుడిచ్చుసుఖమునిత్యము-తోలుడయ్యాగోవులనావల॥క

కర్ణు:—ఆచార్యా! పార్థునిబలము నే నెరుగుదును. నీవు గొప్పగాపొగడనక్కర లేదు. పగవానినిపొగడుటపండితలక్షణముకాదు.

అశ్వ:—రాధేయా! నిజమాడిననిష్ఠురమువచ్చును. నీవెక్కడ? అర్జునుడెక్కడ?

భూపాల—ఏకతాళము

దురమునందు పార్థుగెల్వలేవు-నీవు॥ దుర॥

పరమాత్ముండగు కృష్ణుడు-బాంధవుండతనికిగాన॥ దుర॥

కరకంఠుండడలిపోయె-కదనంబొనరింపలేక
కరివేలుపు బాసటగొని-కర్రిజయంబొందునురా॥ దుర॥
నరుని గెల్వ నీవశమా-నలువకైననలవికాదు
గరువమును త్యజింపుమింక నీవు-నీదు
పరువు నీవు నిలుపుకొనగలేవు-స్త్రీని
పరిహాసించుటనుకొంటివె బవరమనగనో కర్ణా!
సరి సరి నీ ప్రజ్ఞలనిట-చాలింపుమురా క్రూరా॥ దుర॥

(సాంగు) త్యాగు—చాపుతాళము

కర్ణు:—బవరమునకువచ్చి-పగవానిగొప్పజెప్పుచుంట-పాడిగాదు బాప
నయ్య నీకు-చేత-గాకయున్న కయ్యమునకు రాకు-పాని-ప్రజ్ఞ
లన్నియిచట చెప్పబోకు-నీ-మాటలనిన నాకు జహుంచిరాకు-
పో-పొమ్ము శ్రాద్ధములకు-నీ-పొట్టనిందుకొనుటకు-అమ్మలపొది
బారవైచి-అంగవస్త్రముల గట్టుము॥ బవ॥

అశ్వ:—శ్వేతవాహనుండు-నీ-శిరము పగులగొట్టునురా-భీతిదక్కి-మా
టలాడకింక-యింత-నీతిలేనివాడ వేరకుంక-యీ-భూతలనాథు
నకు నేనుజంక-నిన్ను-పాతిపెట్టివేసెదనిశ్శంక-మా-ఖ్యాతి నెరుగ
వీవు-భూ-కాంతు నెదుటచావు-అల-ధాత వ్రాసెనీ మొగమున-
దప్పిపోదురా దురాత్మ॥ శ్వేత॥

(ఇరువురును ఢీకొనబోవుచున్నారు)

దుర్యో:—(మధ్యకేగి) కర్ణా! గురుపుత్రా! శాంతింపుము
శాంతింపుము. (అని బ్రతిమాలుచున్నాడు)

(అర్జునుని శంఖధ్వని దగ్గరగా వినుపించుచున్నది)

దు:—కర్ణా! యున్నమాటాడినందుకు యలుకగొనకుము,
ఆచార్యా! అశ్వత్థామ నూరడింపుము.

ద్రోణు:—కుమారా! కిరీటి వచ్చుచున్నాడు. మన మందర మతి జాగరూకతతోనుండి రారాజును రక్షింపవలెను. ఆతనితో నీకు జగడమెందుకు? ఊరకొనుము.

భీష్ము:—యుద్ధాగ్రేసరులారా! పార్థుడు పదమూడు సంవత్స రములనుండి మనమున బెనగుచున్న కోపమును నేడు కనబరచును. జాగరూకతతో నుండుడు.

కాంభోజి—చతురశ్ర

కిరీటివచ్చుచునుండెగా-జం-కించియతడు రేని ద్రుంచు పదిలము॥ కిరీ॥
పరీక్షించుడా ధనంజయుని బల-పరాక్రమములనుపంతము లేటికి॥ కిరీ॥
ఖాండవవనముచుగాల్చెగా-అల-గాండీవమునార్జించెగా-దండిమగలు
యెందరున్న పార్థుని-ధాటికోర్వలేరని నే నెరుగుదు॥ కిరీ॥
శగవు లేలమనకియ్యా-దిరా-తనూసజూపండయ్యా-పగవహించి చను
దెంచుచునుండె-పార్వతీశునోడించినపార్థుడు॥ కిరీ॥
రామిరెడ్డికవినేలు-రఘు-రామచంద్రభూపాలు-డీమహిలో వసుదేవ
సూనుడై-ప్రేమతోడ పాండవుల బ్రోచు నల॥ కిరీ॥

మన మందరమును ముందుండి రాజును రక్షింపవలెను. రండి.

(అందరును ముందునిలువబడి దుర్యోధనుని వెనుకనుంచుచున్నారు)

అశ్వ:—(అర్జునుని జూపుచు) కర్ణా! అదిగో కవ్వడి వచ్చు చున్నాడు. మనలో నీకంటె బలవంతులు లేరు. ఎదురుగాపోయి జయించిరమ్ము.

కర్ణు:—తులువా! నన్ను బలహీనునిగా దలంచుచుంటివి కాబోలు. నిన్ననలేల? శ్రాద్ధముల కేగు మిమ్ము జగడమునకు తీసి కొనివచ్చుట రారాజుగారిదితప్పు. (అని అర్జునుని దాకబోవుచున్నాడు)

అర్జు:—ఉత్తరా! ఆ వచ్చుచున్నవాడు కర్ణుడను మహావీరుడు. అతనికి దుర్యోధను డంగరాజ్యమునిచ్చి యాదరించుచున్నాడు. అతడు

వన్ను జయింపగలడని రారాజు పుట్టెడాసతో నున్నాడు. రథము జాగ్రత్తగా నడుపుము.

ఉత్త:—చిత్తము. సారథ్యము చేయుటలో నాకు చాల నేర్పు కలదు. "ఎప్పుడైనా అర్జునునకు సారథ్యమొనరించుట లభించునా" అని అనుకొనుచుండెడివాడను. నేటికా కోరిక సిద్ధించినది.

కర్ణు:—అర్జునా! నిలు నిలు.

అర్జు:—గోవులదొంగా! నిన్నిప్పుడే భంగపరచెద.

పంచచామరము

దురాత్మ యాలమందనేల దొంగిలించినారురా
దురంబుజేయవచ్చినావ-దుర్బలుండగానురా
పరాకులేక నాలకించు-బంటునైననిల్వరా
శరంబువేయుచుంటినీవు-చచ్చిపోదువిప్పుడే

కర్ణు:— దురాత్మ కౌరవేంద్రుడంత-దొంగవాడుకాడురా
విరాటునింట మీరలుంట-వెల్లడయ్యెగావునన్
ఖరాలురీతిగాను మిమ్ము-గాంచవచ్చినాముురా
కరంబులోనికోల నిన్ను-కాటికంపునిప్పుడే

(కొంతసేపు పోరి కర్ణుడు పారిపోవుచున్నాడు)

అర్జు:—ఛీ! ఛీ! దురాత్మా! ఇదియే నానీపరాక్రమము. నిలునిలు.

అశ్వ:—కర్ణా! పరుగెత్తకు పరుగెత్తకు! మాబోటి పప్పు బ్రాహ్మణులను వెక్కిరింపదగిన నీవే పారిపోయినచో రారాజును రక్షించువారెవరు? అంగరాజ్యమునిచ్చి యాదరించుచున్న రాజునకాశా భంగమును గలిగించుచున్నావు. చాలు! చాలు! మంచిబుద్ధిమంతుడవే.

అర్జు:—ఉత్తరా! ఆ నిలుచున్నవారిని జూచితివా? వారిలో నావృద్ధుడు మా పితామహుడగు భీష్ముడు. ఆయన ప్రక్కనున్నవాడు

నాగురుండగు ద్రోణుడు. కర్ణునివైపు మొగముద్రిప్పి నిలుచున్నవాడు గురుపుత్రుడగు అశ్వత్థామ. ముందుగా వారిని దర్శింతము.

ఉత్త:—అట్లే చేయుదము.

అర్జు:—పితామహా! ఆచార్యా! తమ పాదారవింద సేవకుడగు సవ్యసాచి మీకిదే నమస్కరించుచున్నాఁడు.

భీష్మ:—పార్థా! నీబుద్ధికి సంతసించితిని. నీకు జయమగుగాక.

ద్రోణు:—తథాస్తు.

భీష్మ:—అర్జునా! యుద్ధమునకు సిద్ధముగా నుండుము.

చ॥ అమరులగెల్చి ఖాండవవనంబును గాల్చితివంట మత్స్యయంత్రము జెగనేసినాడవట తద్దయు క్రూరుల గాలకేయులన్
యమపురి కంపినాడవట యయ్యను మోదను గూర్చితంట యీ
సమయమునందు నీబలము చక్కగజూపుము సంతసించెదన్

అర్జు:—ముందుగా మీరు బాణమును విడువుడు.

భీష్మ:—అట్లే విడచెదను.

(అని బాణము వేయగా నర్జునుడు ఖండించును)

ద్రోణు:—శిష్యా! ఈబాణమును గాచికొనుము. (విడచును)

అర్జు:—(ఖండించి) ఈశరమును గాచికొనుడు.

దుర్యో:—అర్జునా! నీ కంత్యకాలము సమీపించినదిరా!

(బాణము వేయును)

అర్జు:—ఓరిజూదరీ! మాయపాచిక లనుకొంటివటరా! పాచికలు కావివి. బాణములు. (అని బాణముచే కొట్టును)

కర్ణు:—(మరలవచ్చి) ఈసారి నా సామర్థ్యమును జూడుము.

(బాణము వేయును)

అర్జు:—(ఖండించి) ఈఅస్త్రమునుగాచికొమ్ము(బాణం వేయును)

(ఘోరముగా పోరుచున్న సమయమున ఉత్తరునితో)

అర్జు:—ఉత్తరా! దుర్యోధనుని తీటడగించెదను. రధము వానివైపు పోనిమ్ము.

ఉత్త:—అట్లే పోనిచ్చెదను. (అట్లు నడుపుచుండును)

అర్జు:—ఓరీ! సుయోధనా! నిన్ను మంటిపాలు జేసెద.

కమాచి—త్రిశ్రజాతి

భూపా నీ రూపు రూపెదర—పోబోకుమింక॥ భూపా॥
కాపురాంధ్ర వదలించుట—కాదుర యీవహమియ్యది॥ భూపా॥
పాపమునికెలంపక గ్రా—పదిని గెలిచేసిన నీ—నీవ్రుచితుక గొట్టెద నీ—
దాపున నెవ్వన్నగాని—కోపము లేదా—రధము—నాపగరాద—ఛీ ఛీ—
తూపులచే పొదినేలరా—ద్యూతమాడ నేగరా॥ భూపా॥
నల్లమిల్లి రామిరెడ్డి—నెల్లపుసుమ బ్రోచెడి శ్రీ—వల్లభు కృపయుండ
నీకు—వశముగాదు మమ్ము గెల్వ—యుల్లుదూరరా—కన్న—తల్లి యేడ్చు
రా—శకుని—తల్లడిల్లురా—భీముకు—వల్లకాటి—కనిపెదపని—వచియుంచుట
చేత—నిను—వదలితి పో తులువా యిక॥ భూపా॥

(అని కిరీటము పడగొట్టును)

అశ్వ:—నాన్నగారూ! అర్జునుడు ప్రళయకాల రుద్రునివలె ప్రకాశించుచున్నాడు. సుయోధనుని చంపునని భయమగుచున్నది.

ద్రోణు:—నాకును నట్లే తోచుచున్నది. మనమందర మొకసారి యెదిరించుదము రండు.

కర్ణు:—అట్లే చేయవలెను.

భీష్మ:—అర్జునా! నిలు నిలు. మేము వచ్చుచున్నాము.

అర్జు:—(ఉత్తరునితో) మహారధు లందరు నొకటియై వచ్చుచున్నారు. సంతోషముగా సమర మొనరింపవచ్చును. రధమిచ్చటాపుము.

ఉత్త:—అట్లే నిలిపెదను. (రథము నిలుపును)

(ద్రోణ, భీష్మ, కర్ణ, అశ్వత్థామలతో నర్జునుడు పోరుచున్నాడు)

అర్జు:—కర్ణా! ఈశరముచే నీశిరము వ్రక్కలు చేసెదను.

(అని కర్ణుని కొట్టగా నతడు పారిపోవుచున్నాను)

భీష్మ:—అర్జునా! నే నెన్నడును నీవంటి శూరుని జూడలేదు.

నాట—త్రిశజాతి

కాలునైన గెల్తువీవు-కదనమందు ధనంజయా!
ఆలమ్మును జేయలేక-నడలుచు తడబడుచుంటిమి॥ కాలు॥
సుంతయు భయమొందక మ-మ్మందరి నెదిరించి-ర
వ్వంతయు సలపటపడ వె-వ్వాడు గెల్వగలడు నిన్ను॥ కాలు॥
ను:-కాటికి కాళ్లనుజాపెదు-కర్ణుండెదిగో గను నీ
ధాటికి నిల్వగశక్యమె-ధాత్రైనగాని పార్థ॥ కాలు॥
ఖ్యాతిని దెచ్చితివి నాకు-భూతలమ్మునందు
నీతమాస నెరుగక యా-నీచ సుయోధనుడుండెను॥ కాలు॥

అర్జు:—పెద్దలగు తమరు నాయందలి ప్రేమచే నట్లు పలుకుచున్నారు. కాని మీ శిష్యుండనగు నేను మీలో నెన్నవవంతు!

అశ్వ:—నాన్నగారూ! అర్జును డావులను తోలుకొనిపోకుండ వెడలువాడు కాడు. చివరకీ చిత్రనాటక మెట్లుజరుగునో తెలియకున్నది.

అర్జు:—సమ్మోహనాస్త్రముచే మిమ్మెల్లర మూర్ఛనొందించుచున్నాను. (అని విడువగా అందరు మూర్ఛనొందుచున్నారు)

భీష్మ:—(తనలో) మహారథులందరును మూర్ఛనొందిరి. నేను కూడ చచ్చినవానివలె బడియుండెద. (అని పడిపోవును)

అర్జు:—ఉత్తరా! గోవులను మరలించుము.

ఉత్త:—(మరలించి) ఇంటికిపోవుదమా?

అర్జు:—ఉత్తరకుమారా తనబొమ్మ పొత్తికలకు యుద్ధాగ్రేసరుల పాగా అంచులను కత్తిరించుకొని రమ్మన్నది. కనుక వీరి పాగాలను గత్తిరింపుము. భీష్మునిదగ్గర కేగకుము. అతడు సమ్మోహనాస్త్రముచే మూర్ఛనొందలేదు.

ఉత్త:—చిత్తము. (కత్తిరించుచున్నాడు)

అర్జు:—గురునియొక్కయు, గురుపుత్రునియొక్కయు పాగాలను గత్తిరించకుము.

ఉత్త:—చిత్తము. (పాగాలనుగత్తిరించి రథముదరికి వచ్చును)
(అర్జునుడు కౌరవులను మూర్ఛదేలించి ఉత్తరునితోగూడి రథారూఢుండై విరటుని నగరంబునకు పోవును)

మంగళ హారతి

శ్రీనాధునికి హారతీ-ఈధరలో భక్తులగాపాడెడి॥ శ్రీ॥
వేదవేద్యునకు-నాదిదేవునకు-బీదకుచేలుని బ్రోచినతండ్రికి॥ శ్రీ॥
ఇంతికైన వచి-యుంపకుండచని-దంతినిరక్షించిన మాధవునకు॥ శ్రీ॥
వేమరు తారక-నామముదలచెడి-రామిరెడ్డికవి నేలెడి స్వామికి॥ శ్రీ॥

గద్య॥ భూమంచిరాట్కులజుండును సిరిపాలగోత్రోద్భవ నల్లమిల్లివంశపయఃపారావారరాకాసుధాకరుండగు వెంకటరెడ్డి అచ్చమాంబల ప్రథమాత్మజుండును నగు రామిరెడ్డికవిచే రచియింపబడిన పాండవ వనవాసము

సంపూర్ణము.

N B ఇందలి కీర్తనలను మాయుత్తరువు లేనిదే యెవరును అచ్చువేయించకూడదు. మధ్య మధ్య చరణములు మార్చి కాని, అంకితములేని కీర్తనల కంకితముల దగిలించి కాని ప్రకటనచేసినయెడల మేముజరుపుచర్యలకు బాధ్యులుకావలసియుండును.

15271